మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manantionalistvoice.com epaper.manantionalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 180 | 28 గురువారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు




## కల్లాల్లో తడిసిన ధాన్యంతో
# రైతుల ఆందోళన

- అకాల వర్షంతో చల్లబడ్డ వాతావరణం
- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలుల వర్షం
- తక్షణమే ధాన్యం కొనుగోళ్లు చేయాలని డిమాండ్




**హైదరాబాద్,మే27 (నేషనలిస్ట్ వాయిస్)**

భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రజలకు భారీ వర్షంఎండల నుంచి ఉపశమనం కలిగించినా, అన్నదాతలక మాత్రం కన్నీరు మిగిల్చింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.

## సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు
# తెలుగుదేశం నాంది

- టిడిపి పుట్టుక, ప్రయాణం ప్రస్థానం అన్నీ అద్భుతాలే - పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసం
- దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ టిడిపి - మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తాం
- 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం - మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత
- ఈ మహానాడు మహిళలకు అంకితం ఇస్తున్నాం - 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు
- మహానాడు మోడల్ మారిందు తప్ప..విధానం మారలే- వైసిపి హయాంలో అణచివేతలను ఎదుర్కొని నిలబడ్డాం- మహానాడు ప్రారంభోపన్యాసంలో టిడిపి అధినేత చంద్రబాబు



**అమరావతి,మే27 (నేషనలిస్ట్ వాయిస్)**

విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం పార్టీ నాంది అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పుట్టుక, ప్రయాణం, ప్రస్థానం అన్ని అద్భుతాలేనని... ప్రతి అడుగు సంచలనమేనని పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.

వివరాలు 2లో

## 8వ పే కమిషన్: వేతన సవరణలో సరికొత్త ఫార్ములా..

- 8వ పే కమిషన్ ముందు రైల్వే ఉద్యోగ సంఘం సంచలన ప్రతిపాదన- వివిధ పే లెవెల్స్‌కు వేర్వేరు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్లు అమలు చేయాలని డిమాండ్- కొందరికి 400 శాతానికి పైగా జీతాలు పెరిగే అవకాశం- ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి, ద్రవ్యోల్బణంపై దీని ప్రభావంపై విస్తృత చర్చ

**(నేషనలిస్ట్ వాయిస్)**

జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా కమిషన్ సంప్రదింపులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ కోసం ఏర్పాటు చేసిన 8వ పే కమిషన్ కార్యకలాపాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.




## అత్తామామలు మౌనంగా ఉన్నారని వేధింపుల కేసు కుదరదు: సుప్రీంకోర్టు

- నైతికంగా తప్పైనా దాన్ని క్రిమినల్ నేరంగా పరిగణించలేం
- భర్త కుటుంబంపై సాధారణ ఆరోపణలను తోసిపుచ్చిన కోర్టు
- మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వరకట్న వేధింపుల కేసు కొట్టివేత

**(నేషనలిస్ట్ వాయిస్)**

వివాహ వివాదాలపై కోర్టులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచననేరంలో ప్రత్యక్ష భాగస్వామ్యం ఉంటేనే చట్టపరమైన చర్యలు భార్యాభర్తల మధ్య జరిగే గొడవల్లో అత్తమామలు మౌనంగా ఉన్నంత మాత్రాన వారిపై వరకట్న వేధింపుల కేసులు పెట్టలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

వివరాలు 2లో





# ప్రధాని మోడీతో తమిళనాడు - సిఎం విజయ్ భేటీ

- రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సిఎం వినతి
- పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

2

# పెరుగుతున్న ఎండల తీవ్రత

- అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచన

**న్యూఢిల్లీ,మే27 (నేషనలిస్ట్ వాయిస్)**



దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు రోజువారీ జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు పెట్టారు. ముఖ్యంగా శరీరం డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తాగునీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు.




# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

- ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి
- జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు
- కెటిఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

2 లో

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి: వేముల

**నిజామాబాద్,మే27 (నేషనలిస్ట్ వాయిస్)**



అకాల వర్షంతో తడిసిన ధాన్యం కొనగడంతో పాటు, నష్టపోయిన రైతలను ఆదుకోవాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి డిమాండ్ చేశారు. సకాలంలో పంటలు కొనుగోలు చేసివుంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. అలవికాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ వాటి అమలులో పూర్తిగా విఫలమైంది.

వివరాలు 2లో

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు

- పంటల కొనుగోలు లేక దీనావస్థ- వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి
- బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి
- పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,మే27 (నేషనలిస్ట్ వాయిస్)**



రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు.

## డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త

- ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్

**హైదరాబాద్,మే27 (నేషనలిస్ట్ వాయిస్)**



బక్రీద్ పండుగ నేపథ్యంలో.. డిజిటల్ చెల్లింపుల విషయంలో వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఇటీవల కాంచన్‌బాగ్, రాజేంద్రనగర్ పీఎస్‌ల పరిధుల్లో రెండు డిజిటల్ మోసాలు వెలుగులోకి వచ్చాయని సీపీ తెలిపారు.

వివరాలు 2లో

# అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపాల్సిందే !

దేశంలోకి నానాటికీ పెరుగుతున్న అక్రమ వలసలతో దేశ ఆర్థిక వ్యవస్థకు సావాల్‌గా మారింది. అలాగే దేశంలో అలజడులకు కారణమవుతోంది. పెరుగుతున్న జనాభాకు తోడు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారి కారణంగా పలు రాష్ట్రాలు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నాయి. దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. ఓటర్లుగా ఉన్న విదేశీయులను మొన్నటి ఎన్నికలకు ముందు సర్ ప్రక్రియలో లక్షల్లో తొలగించారు. దీనిపై నాటి సిఎం మమతా బెనర్జీ నానాయాగీ చేశారు. అసలు ఎంతమంది ఉన్నారన్నదానికి లెక్కాపత్రం లేనంతగా ఇక్కడ అక్రమ వలసదారులు చేరిపోయారు. అమెరికాలో ట్రంప్ వచ్చాక నిర్దాక్షిణ్యంగా అక్రమ వలసదారులను తన్‌ఇన తరిమేశారు. ప్రపంచ దేశాలు నిరసనలు వ్యక్తం చేసినా ట్రంప్ పట్టించుకోలేదు. ఇది ఓ హెచ్చరికగా అన చర్యలు నిలిచాయి. ఇప్పుడు భారత్ కూడా అలాంటి చర్యలను కఠినంగానే తీసుకోక తప్పదు. ఈ క్రమంలో బెంగాల్లో అక్రమవలసదారులపై ప్రభుత్వం కోరడా ఝుళిపించింది. ఇకపోతే అక్రమ వలసతకు చెక్ పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అక్రమ వలసలు, చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశంలో జరుగుతున్న అసహజ జనాభా మార్పులపై అధ్యయనానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సమస్య భారతదేశ సార్వభౌమత్వా నికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, గిరిజన సమాజాల పరిరక్షణకు పెనుసవాలుగా మారడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీ ఏర్పాటుకు సంబంధించి గత ఏడాది స్వాతంత్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ వాగ్దానం చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్ ప్రభాకర్ నవోలేకర్ అధ్యక్షత వహించే కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి, జనగణన కమిషనర్ సభ్యులుగా ఉంటారని, హోంశాఖ సంయుక్త కార్యదర్శి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని 'ఎక్స్'లో చేసిన పోస్టులో షా పేర్కొన్నారు. అక్రమ వలసలు, సరిహద్దుల్లో చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మార్పులతో పాటు మత, సామాజికవర్గాల వారీగా అసాధారణ జనాభా మార్పుల సరళిని ఈ కమిటీ సమగ్రంగా విశ్లేషిస్తుందని తెలిపారు. ఈ సమస్యలకు అర్థవంతమైన, విధానపరమైన, కాలపరిమితితో కూడిన పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని అమిత్ షా తెలిపారు. ఇదిలా వుంటే బెంగాల్లో అక్రంగా తిష్టవేసిన వారు ప్రభుత్వాలను శాసించే స్థాయికి చేరారు. మమతా బెనర్జీ హయాంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడ్డవారు ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు పొంది, స్థానికులనే సవాల్ చేసే స్థాయికి చేరారు. ఈ క్రమంలో కొత్తగా అధికారం చేపట్టిన సువేందు అధికారి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అక్రమ వసలదారులను తరిమేసే పనులు చేపట్టింది. కొంచెం కఠినంగానే హెచ్చరించింది. తన్ని తరిమేసే వరకు ఆగకుండా పారిపోవాలని హెచ్చరించింది. ఈ క్రమంలో సరిహద్దులకు బంగ్లా అక్రమచొరబాటుదార్లు చేరుకుంటున్న దృశ్యాలు చూస్తున్నాం. దీనిని బట్టి ఎంతగా ఇక్కడ తిష్టవేశారో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా జరుగుతున్న క్రమంలోనే బెంగాల్లో కొత్త ప్రభుత్వం కఠిన చర్యలు ఇప్పుడు అక్కడ అక్రమవసలదారుల గుండెల్లో దడపుట్టిస్తోంది. తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొనేలోపే రాష్ట్రం విడిచి పారిపోవాలని చొరబాటుదారులను సీఎం సువేందు అధికారి తీవ్రంగా హెచ్చరించారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని, వారిని తీసుకెళ్లడం ఆ దేశ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైలుకు పంపవద్దని కూడా పోలీసులను ఆదేశించారు. అసలు మనం వారికి ఆశ్రయం ఎందుకివ్వాలి? వారికోసం మన దేశ వనరులను ఎందుకు వృథా చేసుకోవాలి? ఈ చొరబాటుదారులేమైనా మన అల్లుళ్లా?' అని సువేందు ప్రశ్నించారు. గుర్తించండి, తొలగించండి, బహిష్కరించండి నినాదంతో రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ పౌరులను వెనక్కి పంపడానికి బెంగాల్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. బంగ్లాదేశ్ అక్రమ వలసదారులపై విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో అక్రమ వలసదారులపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడి.. చట్ట విరుద్ధంగా ఉంటున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాల ను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఆయా జిల్లాల్లో నిర్బంధ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు పట్టుబడిన విదేశీయులు, దేశ బహిష్కరణకు గురైన వారు, జైలు నుంచి విడుదలై.. తమ తమ దేశాలకు వెళ్లేందుకు ఎదురు చూస్తున్న విదేశీ ఖైదీలను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర హోం శాఖ లేఖలు రాసింది. మొత్తంగా బెంగాల్లో ఏరివేత కారణంగా బీహార్, అసోం తదితర రాష్ట్రాల్లో వారు షెల్టర్ పొందకుండా చూడాలి. అక్కడి ప్రభుత్వాలు కూడా కఠినంగా వ్యవహరించాలి. అలాగే హైదరాబాద్‌లో తిష్టవేసిన రోహిగ్యాలను కూడా పట్టుకని పంపించాలి.

# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,మే27 (నేషనలిస్ట్ వాయిస్)

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

# ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,మే27 (నేషనలిస్ట్ వాయిస్)

తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసు కున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం. తొలుత ఢిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్-విజయ్ ఫోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్‌ను కలుసుకోనున్నారు.

# సంస్కరణలకు,విజన్ పాలిటిక్స్‌కు తెలుగుదేశం నాంది

మొదటిపేజీ తరువాయి

1875 క్లస్టర్‌ల వేదికగా ఈసారి మహానాడు జరుగుతోందని సీఎం చంద్రబాబు తెలిపారు. లక్షలాదిమంది కార్యకర్తలు తొలిరోజే అదరగొట్టారని ప్రశంసించారు. పశ్చిమాసియా యుద్ధవాతావరణం మూలంగా మహానాడును వర్చువల్‌గా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అని 44 ఏళ్ల క్రితం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను టీడీపీ పరిచయం చేసిందని ప్రస్తావించారు. జెండర్ ఈ క్వాలిటీ, సామాజిక సమస్యలపై తెలుగుదేశం పోరాడిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం.. పసుపు జెండా తెలుగువారి ఆత్మవిశ్వాసమని చంద్రబాబు అన్నారు. రెండ్రోజుల పాటు జరిగే మహానాడు ప్రారంభం సందర్భంగా ఆయనమాట్లాడారు. సంస్కరణలకు, విజన్ పాలిటిక్స్‌కు నాంది తెలుగుదేశమని తెలిపారు. దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిన పార్టీ తెదేపా అని కొనియాడారు. జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరినీచిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనదని గుర్తుచేశారు. మహిళా రిజర్వేషన్లు సాధించి చరిత్ర తిరగరాస్తామని ధీమా వ్యక్తంచేశారు. కూడు, గూడు నీడ లాంటి సంక్షేమ విధానాలతో తెదేపా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. 45 ఏళ్లుగా ప్రజా సమస్యలపై తెదేపా పోరాటం చేస్తూనే ఉందన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా ప్రజా పోరాటాలు ఆపలేదని గుర్తుచేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. మహిళల వంటింటి కష్టాలు తగ్గేందుకు నాడు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇచ్చాం. నేడు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆడబిడ్డలకు ఆర్థిక, సామాజిక గౌరవమిస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించాం. తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాం. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అని నిరూపించాం. గంజాయి, డ్రగ్స్‌పై అత్యంత కఠినంగా ఉన్నాం. సోషల్ సైకోల తాటతీసి. మహిళల గౌరవాన్ని కాపాడుతాం. నాడు ఒక్క ఐటీనే.. యువత తల రాత మార్చింది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు పెరిగాయి. ఏఐ, క్వాంటమ్, డేటా సెంటర్లు వంటివన్నీ రాష్ట్రానికి వస్తున్నాయి. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామని చెప్పాం. ఎంవోయూలన్నీ పూర్తయితే ఇది సాధ్యమే. ఒకప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడాం. ఇప్పుడు గేర్ మార్చాం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడుతున్నాం. ఏ ప్రాజెక్టు వచ్చినా మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. 288 ప్రాజెక్టులు ప్రారంభించే రోజు కూడా నిర్ణయించేశాం అని సీఎం తెలిపారు. వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ... కార్యకర్తల్లో జోరు మాత్రం తగ్గలేదని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. యుద్ధం వల్ల మహానాడును హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నామని వివరించారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప.. మహానాడు విధానం మారలేదని అన్నారు. భవిష్యత్తు గురించి అన్ని విషయాలు చర్చించుకుందామని తెలిపారు. కూడు, గూడు, నీడ లాంటి సంక్షేమ విధానాలతో టీడీపీ ఆవిర్భవించిందని ప్రస్తావించారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారి గౌరవం, ఆత్మవిశ్వాసమని ఉద్ఘాటించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, భరోసా కలుగుతోందని తెలిపారు. నాటికి, నేటికి టీడీపీపై ప్రజలకు ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పారు. 45 ఏళ్లుగా ప్రజాసమస్యల కోసం టీడీపీ నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు వచ్చినా టీడీపీ నేతలు, కార్యకర్తలు ప్రజా పోరాటాలు ఆపలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'వైసీపీ హయాంలో నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగుదేశం జెండాను వీడలేదు. చంద్రయ్య లాంటి కార్యకర్తను నరుకుతున్నా.. జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తోంది. అక్రమంగా నన్ను జైల్లో పెట్టారు, లోకేశ్ యువగళాన్ని అడ్డుకున్నారు.

# అత్తామామలు మౌనంగా ఉన్నారని వేధింపుల కేసు కుదరదు: సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

నైతికంగా ఆ ప్రవర్తన తప్పు కావచ్చు కానీ, దాన్ని క్రిమినల్ నేరంగా పరిగణించలేమని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. భర్త కుటుంబ సభ్యులందరినీ గుడ్డిగా కేసుల్లోకి లాగడం సరికాదని పేర్కొంది. నిర్దిష్ట ఆధారాలు ఉంటేనే జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. భర్తకు మద్దతు ఇచ్చారనో, గొడవల్లో జోక్యం చేసుకోలేదనో లేదా సర్దుకుపోవాలని సలహా ఇచ్చారనో చెప్పి కుటుంబ సభ్యులపై క్రిమినల్ చట్టాలను ప్రయోగించలేమని కోర్టు స్పష్టం చేసింది. నేరంలో వారి ప్రత్యక్ష భాగస్వామ్యం లేదా నిర్దిష్టమైన పాత్ర ఉంటే తప్ప కేవలం సాధారణ ఆరోపణలతో అత్తమామలను దోషులుగా నిలబెట్టలేమని ధర్మాసనం వివరించింది. మధ్యప్రదేశ్ కేసు కొట్టివేతమధ్యప్రదేశ్‌లోని గుణా ప్రాంతానికి చెందిన ఓ మహిళ తన భర్త, అత్తమామలపై పెట్టిన వరకట్న వేధింపుల కేసును సుప్రీంకోర్టు ఈ సందర్భంగా కొట్టివేసింది. సదరు మహిళ తన అత్తమామలపై ఎలాంటి నిర్దిష్టమైన ఆరోపణలు చేయలేదని కోర్టు గుర్తించింది. విఫలమైన వివాహ బంధంలో మహిళ పడే వేదనను తక్కువ చేసి చూడలేమని చెబుతూనే ఇలాంటి వైవాహిక వివాదాల కేసులను విచారించేటప్పుడు కింది కోర్టులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఆరోపణలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించింది.

## భావోద్వేగాలతో ఇరికించొద్దు

వైవాహిక వివాదాల్లో తీవ్రమైన భావోద్వేగాలు, వ్యక్తిగత కక్షలు దాగి ఉంటాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి సమయాల్లో కేవలం భర్తపైనే కాకుండా, గొడవలతో ఎలాంటి సంబంధం లేని అతని కుటుంబ సభ్యులందరినీ కేసుల్లో ఇరికించే ధోరణి ఎక్కువగా కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. నిందితులుగా చేర్చిన వారు నిజంగానే క్రూరత్వానికి పాల్పడ్డారా? లేదా? అదనపు కట్నం కోసం వేధించారా అనేదానికి పక్కా ఆధారాలు ఉండటం చట్టప్రకారం ముఖ్యమని కోర్టు స్పష్టం చేసింది.

# డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త

మొదటిపేజీ తరువాయి

కాంచన్‌బాగ్‌లో ఆరుగురు వ్యక్తులు ఒక వ్యాపారితో బేరమాడి, రూ.5వేలు చెల్లించినట్లుగా చూపించే నకిలీ యాప్ స్క్రీన్‌ను చూపించి రూ.68వేల విలువైన పశు వులతో ఉడాయించారని తెలిపారు. అదేవిధంగా, రాజేంద్రనగర్‌లో నలుగురు వ్యక్తులు రూ.48వేల విలువైన మేకలను కొనుగోలు చేసి, నకిలీ పేమెంట్ యాప్‌తో బురిడీ కొట్టించారన్నారు. ఖాతాలో డబ్బు జమ కాలేదని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, మేకలు, గొర్రెల అమ్మకందారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులను అప్పగించే ముందు, మీ బ్యాంకింగ్ ఖాతాలో బ్యాలెన్స్ నిర్ధారించుకోవాలన్నారు. ఎవరైనా మోసం చేయడానికి ప్రయత్నిస్తే డయల్ 100కు కాల్ చేసి పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి: వేముల

మొదటిపేజీ తరువాయి

రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి రగులుతున్నది. బీఆర్ఎస్‌కు రోజురోజుకూ ప్రజా మద్దతు పెరుగుతున్న దని మాజీ మంత్రి, ఎమ్మెల్యే అన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్సే గెలుస్తుందని, మళ్లీ కేసీఆ ర్ సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు రైతుబంధు పేరుతో కేసీఆర్ ఎకరానికి రూ.10వేలు పెట్టుబడి సాయం అందిస్తే, రూ.12 వేలు ఇస్తామన్న కాంగ్రెస్ సర్కార్ పది వేలు కూడా ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు.

# వరి గడ్డిని కాల్చకండి – భూసారాన్ని పెంచండి

**ఏర్గట్ల, మే 27, (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**

ఏర్గట్ల : వరి కోత తర్వాత గడ్డిని కాల్చకుండా భూమిలోనే కలియదున్నితే నేల సారం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్ అన్నారు. గుమ్మిర్యాల్‌కు చెందిన అభ్యుదయ రైతు కానగర్తి గంగారాం గడ్డిని కాల్చకుండా సేంద్రియ ఎరువుగా మారుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అభినందించారు.

**పర్యావరణానికి నష్టం:**

వరి గడ్డిని కాల్చడం వల్ల నేలలోని సూక్ష్మజీవులు నశించి భూసారం దెబ్బ తింటుందని, గాలిలో కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతుందని అధికారులు హెచ్చరించారు.

**అనుసరించాల్సిన విధానం:**

రైతులు గడ్డిని చిన్న ముక్కలుగా చేసి, జీవామృతం లేదా పశువుల ఎరువు చల్లి, తగినంత తేమతో పదిహేను నుండి ఇరవై రోజుల పాటు పొలంలోనే కుళ్లబెట్టాలి. ఇలా చేయడం వల్ల రసాయన ఎరువుల వాడకం తగ్గి సాగు ఖర్చు ఆదా అవడమే కాకుండా పంట దిగుబడులు మెరుగుపడతాయని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సాయి సచిన్ పాల్గొన్నారు.



# తూప్రాన్‌లో విద్యుత్ శాఖ 'ప్రజాబాట' కార్యక్రమం నిర్వహణ

**తూప్రాన్, మే 27. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ప్రజాబాట' కార్యక్రమం తూప్రాన్‌లోని లక్ష్మీ నర్సింహా ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ, విద్యుత్ అంతరాయాలు, లైన్ సమస్యలు తదితర అంశాలపై స్థానిక ప్రజల నుంచి అధికారులు ఫిర్యాదులు, సూచనలు స్వీకరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు శాఖ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ వెంకటేశ్వర్లు, ఫోర్‌మెన్ తిరుపతి, లైన్ ఇన్‌స్పెక్టర్ సహదేవ్, బాలయ్య, లైన్‌మెన్ కొండలు తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



# పగిలిన మంచినీటి పైప్ లైన్ ను మరమతు

**మహబూబ్ నగర్ నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్**

హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామంలో సర్పంచ్ గుముడాల దీప్తిరఘురాం గౌడ్ మంచినీటి పైపులైన్లు పగిలిపోవడంతో విషయము తెలిసిన వెంటనే ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు మంచినీటి సమస్య ఏర్పడకుండా మంచినీటి పైపులను మరమ్మతులు చేయించడం జరిగింది. దానితో స్థానిక ప్రజలు సర్పంచ్ ని అభినందించారు.





# ఆర్బిఐ మా పిన్ కేర్ కు కులంగిరి చేస్తది...

పీన్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యాంకు వేధింపులు ఆర్బిఐ సపోర్టు ఉంది మరియు అత్యున్నత న్యాయవాదుల సపోర్టు ఉంది ఎవడే మా పగలుగుతాడు మా మమ్మల్ని వివరిస్తున్న ప్రైవేట్ బ్యాంకు అధికారులు నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ నగరంలోని ప్రైవేట్ బ్యాంకు స్థాపించి పీన్ కేర్ బ్యాంక్ అని పేరు పెట్టి అధిక వడ్డీలు ఇచ్చి చక్రవడ్డీ కూడా డబ్బులు వసూలు చేస్తూ కస్టమర్లను వేధిస్తున్నారు. ఒక సారి కట్టకపోతే వారి ఇంటి దగ్గర కూర్చుండి వేధించడం గమనార్హం వీరు వసూలు చేసేది చక్రవడ్డీలు 24 నెలలు పూర్తిగా కట్టిన గాని దాంట్లో ఒక్క నెలలో వారం రోజులు లేట్ అయితే మీ సమస్య మాకు పట్టదు అని మేము ఆగమని అడిగినా కూడా వాళ్ళ ఇంటిపై దాడి చేస్తాం ఎవరికైనా చెప్పుకో అంటున్నటు వంటి బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ మరియు ఎంప్లాయిస్ సాయంత్రం 6 గంటలకు కానీ రాత్రి కానీ డబ్బులు ఇచ్చేది ఇచ్చేది లేకపోతే మేము వెళ్ళాం అధిక వడ్డీలతో ఆర్బిఐ వీరికి హక్కులు ఇచ్చిందని కానీ వసూలు చేసి ఒక్క రోజుకు 10 సార్లు ఫోన్ కాల్ చేయమని కాదు కదా డబ్బులు కడుతున్నాము అధిక మొత్తంలో వడ్డీలు కూడా వసూలు చేస్తున్నారు కానీ ఒక్క నెల మాత్రం కట్టకపోతే వారు డబ్బులు కట్టని దొంగలట అని ఇంటి మీదకి దౌర్జన్ కి వస్తాం పోలీసులకు కంప్లైంట్ ఇస్తావా ఎవరికైనా ఇచ్చుకో మాకు అడ్వకేట్లు ఉన్నారు. మా తరఫున వాదించేవారు ఉన్నారు. మాకు ఏం కాదు మేము ఏదైనా చేస్తాం లేదంటే గ్రూప్ సభ్యులపై వేధిస్తాం అని అంటున్న ఆర్మూర్ పీన్ కేర్ బ్యాంకు అధికారులు మరియు మేనేజర్ శ్రీకాంత్ వేధింపులకు గురి చేస్తున్నారు అంటున్నారు. సంబంధిత రుణ దాతలు ఈ బాధలు మాకు తప్పించమని వేడు కుంటున్నారు.




# రోడ్డు పై బైఠాయించిన రైతులు..

**–తూప్రాన్‌లో ఉద్రిక్త పరిస్థితి–"ధాన్యం కొనకపోతే ఇక్కడి నుంచే కదలము" అంటూ రైతుల ఆగ్రహం**

**–లారీలు లేక తడిసి ముద్దవుతున్న వరి ధాన్యం–తూప్రాన్ ఐకేపీ సెంటర్ వద్ద బైఠాయించి నిరసన**

**–పోలీసులు, రెవెన్యూ అధికారుల హామీతో విరమణ**





**తూప్రాన్, మే 27. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వేళ తూప్రాన్ ఐకేపీ సెంటర్ వద్ద రైతుల ఆగ్రహం చెలరేగింది. కొనుగోలు కేంద్రంలో రోజులు గడుస్తున్నా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం, లారీలు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం వర్షానికి తడిసి ముద్దవుతుండటంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం ఉదయం పెద్ద సంఖ్యలో రైతులు ఐకేపీ సెంటర్ వద్ద చేరుకొని రోడ్డు పై బైఠాయించి ఆందోళన చేపట్టారు. "పంట పండించడానికి అప్పులు చేసి కష్టపడ్డాం.. ఇప్పుడు ధాన్యం తడిసి నష్టపోతుంటే అధికారులు పట్టించుకోవడం లేదు" అంటూ రైతులు మండిపడ్డారు. వర్షం పడే అవకాశం ఉన్నప్పటికీ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకపోవడం, సరిపడా లారీలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ధాన్యం రాశులు పూర్తిగా తడుస్తున్నాయని రైతులు ఆరోపించారు. ఇప్పటికే కొన్ని ధాన్యం కుప్పల్లో మొలకలు వచ్చే పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల నిరసనతో కొంతసేపు తూప్రాన్ పరిసర ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్డు పై రైతులు బైఠాయించడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి



చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తక్షణమే లారీలు ఏర్పాటు చేసి సీరియల్ ప్రకారం ధాన్యం లోడింగ్ ప్రారంభించారు.అనంతరం ధాన్యాన్ని గోదాములకు తరలించే చర్యలు చేపట్టడంతో రైతులు ఆందోళన విరమించారు. అయితే ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఎదురవుతోందని, కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడం వల్ల రైతులే నష్టపోతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాల్లో లారీలు, టార్పాలిన్లు, నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# అర్హులైన వారందరికీ వర్గీకరణ లేకుండా ఏకకాలంలో పెన్షన్లు అందించాలి

**–ఆసరా లబ్ధిదారుల ఆశలపై నీళ్లు చల్లద్దు–16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ**

**భద్రాద్రి కొత్తగూడెం, మే27(నేషనలిస్ట్ వాయిస్):**



జూన్ 2 న నూతన ఆసరా పెన్షన్ల పంపిణీ కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల ఆశలపై నీళ్లు చల్ల వద్దని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మునిగడప పద్మ మాట్లాడుతూ మీడియాలలో వస్తున్న సమాచారాన్ని బట్టి చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో ఆసరా పెన్షన్ దరఖాస్తులు ఉన్నాయని కేవలం రెండు లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు చూస్తున్నారని ఆమె అన్నారు. అలాగే అర్హులైన వారందరిలో ఏబిసి వర్గీకరణ ద్వారా కొంతమందికే పెన్షన్లు వస్తాయనే వార్తలను కూడా చూస్తున్నామని దీన్ని బట్టి చూస్తే అర్హులైన వారందరికీ పెన్షన్లు వచ్చేటట్టు నమ్మకం కలగడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ సైట్ ఇవ్వకుండా జూన్ 2న సామాజిక పింఛన్లు ఇవ్వడం సాధ్యమేనా ఆమె ప్రశ్నించారు. పెన్షన్ల పంపిణీ కేవలం 5 రోజులు మాత్రమే ఉన్నాయని నేటికీ ఎలాంటి జీవో ఇచ్చినట్టు సమాచారం లేదని అనుమానం వ్యక్తం చేశారు. ఆన్లైన్ కేంద్రాల్లో గాని ప్రభుత్వ మున్సిపల్ గ్రామ ఆఫీసులలో గానీ దరఖాస్తులు ఆన్లైన్ చేయమని ప్రజలు కోరుతున్న ఆన్లైన్ సైట్ లేదని వారు సమాధానం చెప్పడాన్ని చూస్తే ప్రజల్లో అనేక అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. ఒకవైపు ఇంటింటి సర్వేలో అనర్హుల తొలగింపు పేరుతో కోత విధించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని ఈ సర్వేలో అర్హులకు అన్యాయం చేస్తే ప్రజలు సహించరని ఆమె తెలిపారు. ఆసరా పెన్షన్ దారుల లైవ్ ధ్రువీకరణ మే 15 నుండి జూన్ 15 వరకు గడువు ఇవ్వడాన్ని బట్టి చూస్తే ప్రజల్లో అనుమానాలు చక్కర్లు కొడుతున్నాయి పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆన్లైన్ సైట్ ను ఇచ్చి జూన్ రెండు లోపు అధికారులు ఎంక్వయిరీ చేసిన దరఖాస్తులన్నీ ఆన్లైన్లో అప్లోడ్ చేసి అర్హులైన వారందరికీ నూతన ఆసరా పెన్షన్లు మంజూరు చేసి ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు వెయ్యి రూపాయలు వికలాంగులకు 2000 పెంచుతామన్న మాటకు కట్టుబడి లబ్ధిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కరుణశ్రీ, లక్ష్మి, మరమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ కాన్పులు పెంచాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్



**భద్రాద్రి కొత్తగూడెం,మే27(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రభుత్వం వైద్యశాలలో సాధారణ కాన్పులు పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం వైద్యశాఖ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు ఔషధాల నిల్వలు గర్భిణీల రిజిస్టర్లు టీకాల కార్యక్రమ అమలు తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.
గర్భిణీలకు ఈడిడి క్యాలెండర్ ప్రకారం ప్రసవ తేదీలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి గర్భిణికి కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించి రక్తపోటు షుగర్ హీమోగ్లోబిన్ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. గర్భిణీలు ఐరన్, కాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా తీసుకోవాలని పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత నివారించవచ్చని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే సురక్షిత ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సాధారణ కాన్పుల శాతాన్ని పెంచేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తల్లి శిశు మరణాలను తగ్గించేందుకు హైరిస్క్ గర్భిణీలను ముందు గానే గుర్తించి అవసరమైన చికిత్స అందించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం తీవ్రమైన ఎండలు ఉన్నందున వడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు. తగినంత నీరు మజ్జిగ కొబ్బరి నీరు ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలు వృద్ధులు గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ మలేరియా వ్యాధుల నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారానికి ఒకరోజు డ్రై డే పాటించాలని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రతి చిన్నారికి సమయానికి టీకాలు అందించాలని ఆదేశించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రాబోయే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి మైక్రో ప్రణాళికను సిద్ధం చేసి ఐదేళ్ల లోపు పిల్లల లైన్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ఇంటింటికి వెళ్లి జీరో నుండి 5 సంవత్సరాల పిల్లల కోసం సర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రజలు పరిశుభ్రత పాటించడం మరుగుదొడ్లు వినియోగించడం చేతులు సబ్బుతో కడుక్కోవడం వంటి అలవాట్లు అలవరుచుకోవాలని ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి వెంకటేష్, హెచ్ వి రాధిక, నర్సింగ్ ఆఫీసర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## -ధాన్యంకు రక్షణ చర్యలు చేపట్టాలి-జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం,మే27(నేషనలిస్ట్ వాయిస్):**

అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి ధాన్యంకు రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.చుంచుపల్లి మండలం పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వలు కొనుగోలు ప్రక్రియ లోడింగ్ రవాణా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో సుమారు 1200 క్వింటాళ్ల ధాన్యం నిల్వలు ఉన్నాయని వాటిని సుజాతనగర్‌లోని రైస్ మిల్‌కు రెండు రోజులలోపు తరలింపు పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కవర్లు ఏర్పాటు చేసి పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షపు నీరు ధాన్యం నిల్వల వద్ద చేరకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలిస్తూ లోడింగ్ రవాణా పనులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. రైతులకు కేంద్రాల్లో తాగునీరు నీడ సదుపాయాలు వంటి అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డిసిఓ ప్రేమ్ కుమార్, డిఎం సతీష్, చుంచుపల్లి తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగులపల్లిలో మహిళలు, బాలల రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం

## ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 డేస్‌లో భాగంగా ఉమెన్ వీక్ మూడో రోజు కార్యక్రమం





**తూప్రాన్, మే 27నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 డేస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉమెన్ వీక్‌లో మూడవ రోజు నాగులపల్లి గ్రామంలో మహిళలు, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు మరియు హెల్ప్‌లైన్ సేవలపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందుబాటులో ఉంచిన 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 100 పోలీస్ అత్యవసర సేవలు, 181 మహిళా హెల్ప్‌లైన్ సేవల గురించి వివరిం చారు. అలాగే [illegible] పాష్-2013, గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టం వంటి కీలక చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మహిళలు మరియు బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ బాల్య వివాహాలు, మహిళలపై హింసను అరికట్టేందుకు గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, డాక్టర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, గ్రామస్తులు, తల్లులు పాల్గొన్నారు. మహిళల భద్రత, బాలల సంక్షేమంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.

# రామాయంపేటలో సామాజిక సద్భావన శిక్షణ వర్గ సమావేశం ఘనంగా నిర్వహణ

## "సమాజ ఐక్యతే భారత బలం- సద్భావనతోనే శక్తివంతమైన భారత నిర్మాణం"

## అఖిల భారత సామాజిక సద్భావన సంయోజక్ గోపాల్ ప్రసాద్ మహాపాత్ర పిలుపు

**రామాయంపేట, మే 27. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

సమాజంలో ప్రేమ, పరస్పర విశ్వాసం, ఆత్మీయత పెరిగినప్పుడే నిజమైన భారతీయ సంస్కృతి వికసిస్తుందని అఖిల భారత సామాజిక సద్భావన సంయోజక్ గోపాల్ ప్రసాద్ మహాపాత్ర పేర్కొన్నారు. కులాలు, వర్గాలు, భేదాలను అధిగమించి "మనమంతా హిందువులం -- భారతీయులం" అనే భావనతో సమాజం ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.బుధవారం రామాయంపేట పట్టణంలోని ఆవాస విద్యాలయంలో మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలకు చెందిన సామాజిక సద్భావన కార్యకర్తల శిక్షణ వర్గ సమావేశం ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఖండ, నగర్, టోలీ స్థాయి సద్భావన బాధ్యులు, సేవా ప్రముఖులు, యువ ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, వివిధ జిల్లాలకు చెందిన సంయోజకులు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా పాల్గొన్న గోపాల్ ప్రసాద్ మహాపాత్ర మాట్లాడుతూ "సద్భావన అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు, అది జీవన విధానం. ప్రతి మనిషిలో పరమాత్మ స్వరూపాన్ని దర్శించే భావన పెంపొందితే ద్వేషాలకు స్థానం ఉండదు" అని అన్నారు. సమాజంలో పెరుగుతున్న విభేదాలు, అనుమానాలు, దూరాలను తొలగించేందుకు ప్రేమ, ఆత్మీయత, విశ్వాసం, పరస్పర సహకారం వంటి విలువలు అత్యవసరమని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో సద్భావన పాత్ర అత్యంత కీలకమని వక్తలు అభిప్రాయపడ్డారు. కుటుంబాలు, విద్యాసంస్థలు, దేవాలయాలు, ఉద్యోగ ప్రదేశాలు, సామాజిక వేదికలు అన్నీ సద్భావన నిర్మాణానికి కేంద్రాలుగా మారాలని సూచించారు. ప్రతి కార్యకర్త సమాజంలోని ప్రతి వర్గాన్ని కలుపుకొని వెళ్లే బాధ్యతను స్వీకరించాలని, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కార్యకర్తలకు ప్రత్యేక మార్గదర్శకాలు అందించారు. "సంపర్క్ చేయడం కూడా ఒక కళ" అని పేర్కొంటూ, ఒకసారి సమావేశానికి వచ్చిన వారు మళ్లీ మళ్లీ రావాలంటే కార్యక్రమాలను ప్రభావవంతంగా, బోర్ కొట్టకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతి టోలీ సభ్యుడు కనీసం మూడు నెలలపాటు కుటుంబాల ఇంటింటికీ వెళ్లి ఆత్మీయ సంపర్కం కొనసాగించాలని తెలిపారు. ప్రతి నెల టోలీలు సమావేశమై యోజన సమీక్ష నిర్వహించాలని, జిల్లాకేంద్రం, ఖండ, నగర్ స్థాయిలలో 12 బయటక్‌లు నిర్వహిస్తూ నిర్మాణాత్మక కార్యాచరణ కొనసాగించాలని నిర్ణయించారు.సామాజిక క్షేత్రంలో అన్ని కులాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి, జాగరణ శ్రేణులు చేపట్టాలని సూచించారు. కుటుంబ వ్యవస్థ బలోపేతం, పర్యావరణ పరిరక్షణ, సేవా కార్యక్రమాలు, యువజన చైతన్యం, మహిళల భాగస్వామ్యం వంటి మూడు ప్రధాన క్షేత్రాలలో సమగ్రంగా పని చేయాలని పిలుపునిచ్చారు.మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ గ్రామాలు, బస్తీలు, పట్టణాల వరకు సద్భావన వాతావరణం విస్తరించాలని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా సమావేశాల నిర్వహణపై కూడా విపులంగా చర్చించారు. కరపత్రాలు ముద్రించి ఘట్ నాయకులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి ఆహ్వానాలు అందించాలని సూచించారు. సమావేశ ప్రాంగణంలో పాల్గొనేవారికి బొట్టు పెట్టి, అక్షింతలతో స్వాగతం పలకాలని, భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి, హారతి, ప్రార్థన మంత్రాలతో కార్యక్రమం ప్రారంభించాలని చెప్పారు. అందరూ ఒకే స్థాయిలో రౌండ్‌గా కూర్చునే విధంగా సమావేశాలను నిర్వహించాలని, ప్రతి ఒక్కరి పరిచయ కార్యక్రమం సమానత్వ భావనతో ఉండాలని పేర్కొన్నారు. హాజరైన వారి పేర్లు, ఫోన్ నంబర్లు నమోదు చేసే విధంగా ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. "మంచి హిందువును, మంచి భారతీయుడిని తయారు చేయడం సద్భావన ఉద్యమ ప్రధాన లక్ష్యం" అని వక్తలు పేర్కొన్నారు. సమాజంలో సంఘర్షణలకంటే సమన్వయం, శరణాగతి భావంతో సేవ చేయాలని, సమాజ సద్భావనే శక్తివంతమైన భారత నిర్మాణానికి పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ రెడ్డితో పాటు పలు జిల్లాలకు చెందిన సద్భావన సంయోజకులు, సేవా ప్రముఖులు, యువ కార్యకర్తలు పాల్గొన్నారు. దేశభక్తి గీతాలు, సామూహిక చర్చలు, ఆత్మీయ సంభాషణల మధ్య సమావేశం ఉత్సాహంగా కొనసాగి, "వసుధైవ కుటుంబకం" భావనతో సమాజ ఐక్యతను బలోపేతం చేయాలని తీర్మానిస్తూ ముగిసింది.

# డిపాజిట్లు చెల్లించక పోతే ఆత్మ హత్యలే శరణ్యం

## సహారా ఇండియా పరివార్ బాధితులు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 27 (నేషనలిస్ట్ వాయిస్):**

సహారా ఇండియా లో తాము చేసిన ఫిక్స్ డిపాజిట్లకు కాల పరిమితి దాటి పోయి 4-5 సంవత్సరాలు కావస్తున్నా సహారా ఇండియా యాజమాన్యం తమ డబ్బులు చెల్లించడం లేదని, తమ డిపాజిట్ డబ్బులను వెంటనే చెల్లించకపోతే తమకు ఆత్మ హత్యలే శరణ్యమని సహారా ఇండియా పరివార్ బాధితులు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో వారు ప్లకార్డులు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సహారా ఇండియా పరివార్ లో కాల పరిమితి దాటిన తమ డబ్బులను వెంటనే చెల్లించాలని, లేనిచో తమకు ఆత్మ హత్యలే శరణ్యం అని , తమ ఆత్మ హత్యలకు పూర్తి భాద్యత సహారా ఇండియా యాజమాన్యానిదే అని తెలిపారు. దేశ వ్యాప్తంగా 13 కోట్ల మంది సహారా బాధితులు ఉన్నారని, వీరికి 1,40,000 వేల కోట్ల రూపాయలు సహారా యాజమాన్యం చెల్లించాలని కానీ ఇప్పటివరకు సహారా బాధితులకు 5,000 వేల కోట్ల రూపాయలను మాత్రమే వారి డిపాజిట్లు చెల్లించాలన్నారు. మిగతా సహారా బాధితులందరికీ వారు కట్టిన పాలసీలు మెచ్యూరిటీ పూర్తయిన వారికి కేంద్రంలోని బిజెపి, ఎన్డిఏ ప్రభుత్వం వెంటనే స్పందించి, ఢిల్లీ లో ఉన్న సెబీ సంస్థ తో సంప్రదించి, సహారా డిపాజిట్ దారులకు డబ్బులు చెల్లించె విధంగా కృషి చేయాలని బిజెపి ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సైతం స్పందించి, సహారా ఇండియా బాధితుల సమస్యను వెంటనే పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు, గజెల్లి వెంకటయ్య, సహారా బాధితులు పులి కృష్ణ, మురహరి, రమేష్, గంగయ్య, రాజన్న, చారి లు పాల్గొన్నారు.



# అక్రమ వెంచర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

మందమర్రి, మే 27 (నేషనలిస్ట్ వాయిస్):

మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయితీ లేమూరు శివారులో గల అక్రమ వెంచర్ల పై సమగ్ర విచారణ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బచ్చలి ప్రవీణ్ కుమార్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని లేమూరు శివారులో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, కొంతమంది వ్యక్తులు అక్రమ వెంచర్ల పేరుతో వ్యవసాయ భూములను ప్లాటింగ్ చేసి, విక్రయాలకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అనుమతులు, సంబంధిత శాఖల లేఅవుట్ ఆమోదాలు, గ్రామ పంచాయితీ నిబంధనలు పాటించకుండా వ్యవసాయ భూములను ప్లాట్లుగా విభజించి, విక్రయాలు నిర్వహించేందుకు ప్రయత్నించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడటమే కాకుండా అమాయక ప్రజలను మోసం చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాటింగ్ నిర్వహిస్తూ, ప్రజలను ఆకర్షించే విధంగా ప్రచారం చేసి, లక్షల రూపాయల ఆస్తుల విక్రయాలకు సిద్ధమవుతున్నారని, దీనివల్ల భవిష్యత్తులో కొనుగోలుదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు వెంటనే స్పందించి, వెంకటాపూర్ గ్రామ పంచాయితీ లేమూరు శివారులో జరుగుతున్న అక్రమ వెంచర్లపై సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు సైతం సరైన ప్రభుత్వ అనుమతులు, లేఅవుట్ ఆమోదాలు, రిజిస్ట్రేషన్ సంబంధిత పత్రాలు పరిశీలించిన తర్వాత మాత్రమే ప్లాట్లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రజలను మోసపూరిత వ్యాపారాల నుంచి రక్షించేందుకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.




# వెంకటాపూర్ గ్రామంలో మహిళా భవనం నిర్మాణానికి భూమి పూజ

మందమర్రి, మే 27 (నేషనలిస్ట్ వాయిస్):

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా భవనం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, గ్రామ సర్పంచ్ సేగ్గం వెంకటేష్, భూమి దాతలు సుద్దాల బ్రదర్స్, మహిళా సంఘ సభ్యులు, అధికారులు, రాజకీయ నాయకులు హాజరై, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, గ్రామ సర్పంచ్ సేగ్గం వెంకటేష్ లు మాట్లాడుతూ, ఈ భవనం గ్రామంలోని మహిళల అభివృద్ధికి, సంక్షేమానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ ఎస్తార్ డేవిడ్, ఏపిఎం చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఏఈ ఇసాక్, టిఏ రాజలింగు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కే ప్రశాంత్, మహిళా అధ్యక్షురాలు అబ్బోజు సంజన, గ్రామ ఉపసర్పంచ్ సుద్దుల రాజేశ్వరి, వార్డ్ సభ్యులు వేల్పుల మహేశ్వరి, శీలం వెంకటమ్మ, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కంబాపూర్ ఉపాధి కూలీలకు మజ్జిగ సరఫరా సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయ

పిట్లం నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ మే 27

పిట్లం కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కంబపూర్ గ్రామంలో ఉపాధి కూలీలకు మజ్జిగ సరఫరా చేసిన గ్రామ సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయ్ పంపిణీ చేశారు వేసవి కాలం ఉష్ణోగ్రత పెరుగుతున్నందున ఉపాధి కూలీలకు ఉపశమనం లభిస్తుందని వారికి మజ్జిగ సరఫరా చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు ఉప సర్పంచ్ అంజవ్వ సొసైటీ డైరెక్టర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ యూత్ సభ్యులు మరియు ఉపాధి కూలీలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు

## -రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 27 (నేషనలిస్ట్ వాయిస్):

ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, మండల తహశీల్దార్ వనజ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ప్రతి సంవత్సరం కొనుగోలు లక్ష్యం పూర్తి అయ్యేదని, ఈ సంవత్సరం 4వ తేదీ వరకు 1 లక్ష 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా పెద్దపల్లి లో 2 గోదాములు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడినందున స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడగా లారీలను అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, 10 ఇసుక లారీలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని, పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తుందని, ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, 500 రూపాయల సన్న రకం వడ్ల బోనస్, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, 51 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 36 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములో 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసే అవకాశం ఉందని, 50 మంది హమాలీలు పనిచేస్తున్నారని, రైస్ మిల్లులు, గోదాముల వద్ద ధాన్యం ప్రక్రియ వేగంగా జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 62 శాతం ట్యాబ్ ఎంట్రీ జరిగిందని, సంబంధిత రైతుల ఖాతాలలో 48 గంటలలో నగదు జమ చేయడం జరుగుతుందని, 3 రోజులలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొక్కజొన్న పంట కొనుగోలు లక్ష్యం 8 వేల 700 మెట్రిక్ టన్నులు కాగా, ఇంకా 3 వేల మెట్రిక్ టన్నుల పంట కొనుగోలు చేయవలసి ఉందని, 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావలసి ఉందని తెలిపారు. గత సంవత్సరం జూన్ 6వ తేదీన ధాన్యం ప్రక్రియ పూర్తి కాగా, ఈసారి మరింత ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహశీల్దార్ తో కలిసి జైపూర్ మండలం టేకుమట్ల లోని కొనుగోలు కేంద్రం, బాలాజీ గోదాము, షెట్ పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందారం లోని వరలక్ష్మి రైస్ మిల్, సుముఖ గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు పంపిణి చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చెర్మన్ ఏ.మధుసూదన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27 (నేషనలిస్ట్ వాయిస్)

చేవెళ్ల నియోజకవర్గంలో బుధవారం రోజున రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం ఎం.పి.డి.ఓ కార్యాలయంలో మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి కింద విడుదలైన కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, ఏలుగంటి మధు సూదన్ రెడ్డి గార్లు కలిసి లబ్ది దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి , షాబాద్ డిప్యూటి తహసీల్దార్, షాబాద్ మండల గ్రామ సర్పంచులు అశోక్, ప్రభాకర్ రెడ్డి ,లావణ్య చెన్నయ్య, శాంతమ్మ, యాదయ్య , సబితా గోవర్ధన్ రెడ్డి ,చెన్నయ్య , గోపాల్ ,స్వాతి, మాణిక్యం ,స్వరూప మహేందర్ గౌడ్ సవిత సుభాష్ చంద్ర ,రాజేందర్ రెడ్డి ,యాదిరెడ్డి, మంగమ్మ, పోచయ్య, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ప్రజల సౌకర్యార్థం ఎక్స్ రే మిషన్ ప్రారంభం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 27 (నేషనలిస్ట్ వాయిస్):

జిల్లా ప్రజల సౌకర్యార్థం 2వ ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత తో కలిసి ఎక్స్ రే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో క్షయవ్యాధి నియంత్రణలో భాగంగా వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా 23 లక్షల రూపాయల విలువ గల 2వ డిజిటల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా క్షయవ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలోని మారుమూల ప్రాంతాలలో క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఈ మిషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, టిబి సమన్వయకర్త సురేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దోమ మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు శాంత్‌కుమార్‌కు దోర్నాలపల్లి నాయకుల ఘన అభినందనలు

దోమ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 27

దోమ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన శాంత్‌కుమార్‌ను దోర్నాలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో నాయకులు పూలమాలలు వేసి అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి ఆయన నాయకత్వంలో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలకు అండగా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు చేపట్టిన శాంత్‌కుమార్‌కు గ్రామ నాయకులు విజయాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పట్లోళ్ల దామోదర్ రెడ్డి, జాటవత్ అనిల్, పట్లోళ్ల నాగేందర్ రెడ్డి తదితరులు



# సాగునీటి రంగంలో పరిగి నియోజకవర్గానికి చారిత్రాత్మక నిర్ణయం

## పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి





**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 27**

కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.587 కోట్ల నిధులను మంజూరు చేయడం పరిగి నియోజకవర్గ అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించామని, ప్రాజెక్టు ప్రాముఖ్యతను వివరిస్తూ పలువురు నాయకులను ప్రాజెక్టు ప్రాంతానికి తీసుకెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. రైతాంగ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం ఆనందదాయకమని అన్నారు.

ప్రాజెక్టు పూర్తయితే పరిగి నియోజకవర్గంలోని సుమారు 600 చెరువులు నిండే అవకాశం ఉందని, దీని ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రైతులు రెండో పంట కూడా సాగు చేసే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. అలాగే భూగర్భ జలాలు పెరిగి బోర్లు పునరుద్ధరించబడతాయని, తాగునీటి సమస్య కూడా చాలా వరకు తగ్గుతుందని పేర్కొన్నారు. భూ సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని, రైతుల హక్కులను కాపాడుతూ వారికి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొంటూ రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాలు అందిస్తున్నామని తెలిపారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి నాణ్యమైన విత్తనాలను దిగుమతి చేసి రైతులకు అందజేస్తున్నామని చెప్పారు. పరిగి మండలానికి 94 క్వింటాళ్లు, దోమ మండలానికి 90 క్వింటాళ్లు, కుల్కచర్ల మండలానికి 70 క్వింటాళ్లు, పూడూరు మండలానికి 60 క్వింటాళ్లు, చౌడాపూర్ మండలానికి 26 క్వింటాళ్లు చొప్పున మొత్తం 340 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని ఎమ్మెల్యే తెలిపారు. పరిగి నియోజకవర్గంలో గండీడ్, మహమ్మదాబాద్ మండలాలతో కలిపి మొత్తం రూ.300 కోట్ల రుణమాఫీ అమలు చేశామని పేర్కొన్నారు. రైతు భరోసా పథకం కింద వేలాది మంది రైతులకు ఆర్థిక సహాయం అందించామని, రైతు బీమా ద్వారా మరణించిన రైతు కుటుంబాలకు పరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు.

ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగ బాధ్యతల మధ్య కుమార్తెల భవిష్యత్తుకు బాటలు వేసిన నాన్న

### -తండ్రి కలలకు రూపం ఇచ్చిన కుమార్తెలు,-కష్టం, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమే

### -ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచిన తండ్రి తాజుద్దీన్,

### ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఇద్దరు కుమార్తెలను ఘనంగా సన్మానించిన మెదక్ ఎస్పీ.డి. వి.శ్రీనివాస రావు,

**చేగుంట మే 27,( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**



కలలు కనడం ప్రతి ఒక్కరికీ సాధ్యం... కానీ ఆ కలలను నిజం చేయడానికి జీవితాన్నే అంకితం చేసే తల్లిదండ్రులు చాలా అరుదు. అలాంటి ఓ తండ్రి కష్టం, పట్టుదల, త్యాగానికి ప్రతీకగా నిలిచిన సంఘటన మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హృదయాలను హత్తుకుంది. మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎండీ తాజుద్దీన్ కుమార్తెలు డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు ఎంబీబీఎస్ పూర్తి చేసిన సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్, వారిని జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. చిన్న గ్రామమైన చేగుంటలో జన్మించి, సాధారణ కుటుంబ పరిస్థితుల్లో పెరిగిన ఈ ఇద్దరు కుమార్తెలు,స్థానిక పాఠశాలలోనే చదువుకుని, అనంతరం ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లి కఠోర శ్రమతో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతంలో పరిమిత వనరులు ఉన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగి వైద్య విద్యను పూర్తిచేయడం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు ఉద్యోగం అంటే నిత్యం ఒత్తిడి, బాధ్యతలు, కుటుంబానికి దూరంగా సేవలు. అలాంటి పరిస్థితుల్లో కూడా తన కుమార్తెల భవిష్యత్తు కోసం ఎండీ తాజుద్దీన్ చేసిన కృషి అభినందనీయము. తండ్రి కలలను పిల్లలు నిజం చేసిన ఈ ఘటన ప్రతి కుటుంబానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు భావోద్వేగానికి గురయ్యారు. మా కలలను నిజం చేయడానికి మా నాన్న ఎన్నో కష్టాలు పడ్డారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా, మమ్మల్ని చదివించాలనే తపన ఆయనలో ఎప్పుడూ తగ్గలేదు. హైదరాబాద్ నుంచి మెదక్ వరకు రాత్రింబవళ్లు ప్రయాణాలు చేసినా, అలసటను బయటపెట్టలేదు. మాకు ధైర్యం చెప్పి, ముందుకు నడిపించారు అని కన్నీటి కళ్లతో తెలిపారు. మా కోసం తన సంతోషాలను పక్కన పెట్టి, మా భవిష్యత్తు కోసం ప్రతి క్షణం కష్టపడ్డారు. ఈ రోజు మమ్మల్ని సమాజం డాక్టర్లు అని గౌరవిస్తే... ఆ గౌరవానికి అసలైన అర్హుడు మా నాన్నే. మా విజయాల వెనుక ఉన్న ప్రతి కష్టం ఆయనదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలెందర్, ఆర్ఎస్సై నరేష్, రైటర్ శ్రవణ్, సిబ్బంది ఉన్నారు.

# అకాల వర్షాలతో తడిసిన వడ్లను పూర్తిగా కొనుగోలు చేయాలి

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారని సిపిఎం ఆగ్రహం





**దోమ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 27**

దోమ మండలంలోని దిర్సంపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం సిపిఎం నాయకుల బృందం సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకుంది. గత రాత్రి కురిసిన అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన వేలాది క్వింటాళ్ల వడ్లు పూర్తిగా తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సరైన టార్పాలిన్లు, గోదాములు, రక్షణ చర్యలు లేకపోవడంతో రైతుల కష్టానికి నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యపై సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. వర్షానికి తడిసిన వడ్లను కూడా కొనుగోలు చేసి రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎం. వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం, తగినంత సిబ్బంది లేకపోవడం, వడ్ల నిల్వలకు రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు రైతులను కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితి తీసుకువచ్చిందని ఆరోపించారు. అకాల వర్షాలకు వడ్లు తడిసిపోవడానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అలాగే ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన క్వింటాల్ వరికి రూ.500 బోనస్ హామీని వెంటనే అమలు చేసి రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తడిసిన వడ్ల పేరుతో కోతలు విధించడం లేదా తిరస్కరించడం చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

రైతులకు వెంటనే గన్నీ సంచులు, టార్పాలిన్లు, తాగునీరు, షెడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని, తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సత్యయ్య, రఘురామ్ సత్యయ్య, మొగులయ్య, మోహన్, చెన్నారెడ్డి, సుభాన్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి - ఎస్సై శివానందం చిన్న

**శంకరంపేట మే 26,(నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)**

చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం రైతు వేదికలో బాల్య వివాహాల వల్ల వచ్చే అనర్థాలపై మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివానందం మాట్లాడుతూ అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహాలను బాల్య వివాహాల వల్ల అనేకమైన ఇబ్బందులకు గురి కావలి వస్తుందన్నారు ఆడపిల్లలు చదువుకోవాల్సిన వయసులో పెళ్లిళ్లు చేయడం నేరమని అన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారు అనే విషయంపై నిఘ ఉంచాలన్నారు. న్యావధి బాల నరసింహులు చట్టాలపై అవగాహన కల్పించారు అనంతరం బాల్య వివాహాలను జరిపించమని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మాలతి సర్పంచ్ చిలుక నాగరాజ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ విజన్ ఎన్జీవో యాదగిరి ఉపసర్పంచ్ మల్లేశం అంగన్వాడి టీచర్ వార్డ్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.





# వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 27**

కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులు ఆదేశించారు. పరిగి మండలం సుల్తాన్ పూర్ లోని వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి లతో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. వరి కేంద్రాన్ని తనిఖీ చేసి, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరిని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంటా పరిగి తహసీల్దారు వెంకటేశ్వరీ, పరిగి ఎంపీడీవో హరిప్రియరెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు






# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం :ఎంపీడీవో గ్యామ

దోమ , మే 27 : మన కర్తవ్యం

దోమ మండల పరిధిలోని రాకొండ, తిమ్మాయిపల్లి గ్రామాల్లో మండల ఎంపీడీవో గ్యామ రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. వరి కొనుగోలు ప్రక్రియ, అకాల వర్షాల ప్రభావం, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పరిస్థితులపై రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీడీవో గ్యామ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రైతులు పండించిన వడ్లను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కచ్చితంగా కొనుగోలు చేసేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డల, రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ (మన కర్తవ్యం జిల్లా రిపోర్టర్ )మే 27



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో ప్రజా సంక్షేమానికి విశేష ప్రాధాన్యతనిస్తూ అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన 160 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 2,500 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసే అవకాశం లభించిందని, గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద సంఖ్యలో చెక్కులు ఇవ్వలేదని చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత మంది అర్హులైన వారికి ఈ పథకం అందేలా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారి విద్య, ఉపాధి, స్వయం సమృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారు విద్య, ఉపాధి, వ్యాపారం వంటి రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రోత్సాహం లభిస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు 4.5 లక్షల ఇళ్లు నిర్మించామని, వచ్చే సంవత్సరం జూన్ 2 నుండి 2 లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, సుమారు 25 లక్షల రైతు కుటుంబాలు అప్పుల భారం నుంచి విముక్తి పొందాయని తెలిపారు. గతంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలను అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఉండేదన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రతి వర్గం ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు, రైతులు, విద్యార్థులు అందరూ అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలపరచి, స్వయం సమృద్ధి సాధించేలా చేయడం మా ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మహిళల ఆశీర్వాదం, ప్రజల మద్దతు తమ ముఖ్యమంత్రి కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు భాను చందర్, కిషన్ నాయక్, అనుప ఆంజనేయులు, తాహేర్, ఫయాజ్, శేఖర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, నాయకులు రాములు యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, లీడర్ రఘు, జాజి మొగ్గ నర్సింహులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన ఇటాచీలు మాయం..! అధికారుల పాత్రపై అనుమానాలు..?

మహబూబ్ నగర్ (మన కర్తవ్యం జిల్లా రిపోర్టర్ )మే 27

మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో అక్రమ ఇసుక తవ్వకాలపై పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి మూడు ఇటాచీలను సీజ్ చేసిన ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.సీజ్ చేసిన మూడు ఇటాచీలలో రెండు ఇటాచీలు మాయమవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారుల కళ్లముందే సీజ్ చేసిన యంత్రాలు ఎలా మాయమయ్యాయనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.ఇదే వ్యవహారంపై కేసులు నమోదు కాకుండా, చర్యలు తీసుకోకుండా ఉండేందుకు ఇసుక క్వారీ యాజమానులు తహసిల్దార్‌తో సుమారు 30 నిమిషాల పాటు రహస్య మంతనాలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఇటాచీలు మాయం కావడంలో అధికారుల పాత్ర ఉందా..? ఎవరిని కాపాడేందుకు ఈ మౌనం..? సీజ్ చేసిన యంత్రాలకు బాధ్యత ఎవరిది..?అక్రమ ఇసుక మాఫియాతో కొంతమంది అధికారుల కుమ్మక్కు ఉందన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రజలు మాత్రం ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఆందోళన

చిన్న శంకరంపేట మే 27,మన కర్తవ్యం ప్రతినిధి

చిన్న శంకరంపేట మండలంలోని అంబాజీపేట గ్రామంలో బుధవారం నాడు రైతులు ఆందోళనకు దిగారు మంగళవారం రాత్రి పడినటువంటి ఈదురు గాలులతో కురిసిన ఆకాల వర్షానికి రైతులు తమ ధాన్యం తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు అంబాజీపేట గ్రామంలోని కొనుగోలు కేంద్రంలోకి సరైన లారీలు సకాలంలో రాక వరి ధాన్యం కుప్పలు తిప్పలుగా ఉన్నాయని ఎన్నిసార్లు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించిన ప్రతిసారి అధికారులు వచ్చి రైతులకు నచ్చ చెప్పడమే తప్ప కొనుగోలు కేంద్రం వద్దకు లారీలు సకాలంలో రావడంలేదని మండిపడ్డారు. ఇకనైనా కొనుగోలు కేంద్రల నిర్వాహకులు అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తడిసిన ధాన్యాన్ని ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేశారు.



# వడదెబ్బ నుండి కాపాడేందుకు వై టి పి ఎస్ 5 యూనిట్ల కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలి..

## టి ఆర్ వి కే ఎస్ యూనియన్ సిఈ కి వినతి పత్రం...

దామరచర్ల మన కర్తవ్యం ప్రతినిధి మే 27.

వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు మే నెల ఎండాకాలం తీవ్రత వలన వై టి పి ఎస్ విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న సంఘటిత అసంఘటిత కార్మికులు సరైన మౌలిక సదుపాయాలు నీటి సౌకర్యం కనీసం లేక అవస్థలు పడుతున్నారని టి ఆర్ వి కే ఎస్ రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ తిప్పారపు రమేష్ అన్నారు. బుధవారం వై టీ పి ఎస్ నందు పనిచేయుచున్న కార్మికులు ఉద్యోగులు ఇతర సిబ్బంది కనీసం నీటి సౌకర్యం లేక డిహైడ్రేషన్ వడదెబ్బకు గురవుతున్నారని కార్మికుల అవస్థలపై టీఆర్వికేఎస్ రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ తిప్పారపు రమేష్ ఆధ్వర్యంలో స్టేజి 2 సి ఈ కి వినతిపత్రం అందించారు. ఎండాకాలంలో తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదవుచున్న సందర్భంగా తిప్పరపు రమేష్ మాట్లాడుతూ వైటీపీఎస్ లోని వివిధ లొకేషన్ లో పనిచేయుచున్న కార్మికులకు, ఉద్యోగులకు ఇతర సిబ్బందికి ఓఆర్ఎస్ పాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటిని సరఫరా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వై టి పి ఎస్ క్యాంటీన్లో గత రెండు నెలల నుండి సెంట్రల్ ఏసీ పనిచేయటం లేదని మెయిన్ హాలులో రెండు మౌంట్ వాల్ ఫ్యాన్స్ మాత్రమే ఉన్నాయని అన్నారు. దీనివలన కార్మికులు ఉద్యోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని టి ఆర్ వి కె ఎస్ సంఘ పక్షాన చీఫ్ ఇంజనీర్ టెలి కాన్ఫరెన్స్ లో ఉన్న సందర్భంగా ఎస్సీ సివిల్ తిరుపతయ్య కి,ఎస్సీ ఎడిఎం శివ కళ్యాణి కి వినతి పత్రం అందజేయడం జరిగినది . ఈ సందర్బంగా సివిల్ తిరుపతయ్య మాట్లాడుతూ కాంటీన్ లో మెరుగైన సౌకర్యలు కల్పించుట కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ ఈ శివాకళ్యాణి మాట్లాడుతూ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలి అని అందరు డివిజనల్ ఇంజనీర్స్ కు తెలిపామని చెప్పారు. మరల కావలసిన వారు మీ పై అధికారులను సంప్రదించి తీసుకోగలరు అని తెలుపుతూ, కాంటీన్ లో ఏసీ పనిచేయటం లేదని నా దృష్టికి రాలేదని త్వరలో నేను స్వయముగా వెళ్లి పరిశీలనచేసి సమస్యను పరిష్కారం చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ బోజడ్ల శ్రీనివాస్ ,తిప్పారపు రమేష్, జెన్కో అసిస్టెంట్ సెక్రటరీ పి సతీష్ కుమార్ ,వైటీపీఎస్ రీజినల్ కార్యదర్శి నాదెళ్ళ రవికుమార్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దారప్రసాద్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్స్ ఎండీ ఖదీర్, పీవీ పివి రమణ రీజనల్ నాయకులు శేఖర్ బాబు, ఒడి రాజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగ నియామకంలో ఏజెన్సీ అక్రమాలు...

## విచారణ జరిపించాలని బీసీ సంఘం ఎంఆర్పిఎస్ డిమాండ్.

మిర్యాలగూడ మన కర్తవ్యం ప్రతినిధి మే 27.



మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగ నియామకాలలో ఏజెన్సీలో అక్రమాలకు పాల్పడ్డారని వెంటనే విచారణ జరిపించి న్యాయం చేయాలని బీసీ సంఘం పగిడి జీడయ్య ఎమ్మార్పీఎస్ సందాల శంబయ్య కోట ప్రసాద్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారంనల్గొండ జిల్లాలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామకం లో ఏజెన్సీల ఎంపిక ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకున్నాయని భార్గవి గ్రాఫిక్స్ ఏజెన్సీ వారు అవుట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకంలో అవకతవకలకు పాల్పడుతున్నారని బిసి విద్యార్థి సంఘం మరియు ఎమ్మార్పీఎస్ ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీ వారు తయారుచేసిన టెండర్ ఫారం దరఖాస్తులో 19వ నిబంధన ప్రకారం ప్రతి 100 ఔట్సోర్సింగ్ పోస్టుల నియామకం కొరకు ఒక ఏజెన్సీని100 పోస్టులు దాటితే రెండవ ఏజెన్సీని 200 పోస్టులు దాటితే మూడవ ఏజెన్సీ ని సెలెక్ట్ చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బాధ్యతలు ఆయా ఏజెన్సీలకు అప్పజెప్పాలి కానీ మాహత్మ గాంధీ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సుమారు 215 పోస్టులను ఒకే ఒక్క ఏజెన్సీ అయినటువంటి భార్గవ్ గ్రాఫిక్స్ ఏజన్సీ కి కట్టబెట్టడం వెనక ఏమి రహస్యం దాగి ఉందని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా భార్గవి గ్రాఫిక్స్ వారు అవుట్సోర్సింగ్ ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్ ఇచ్చి దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారుడికి సమాచారం తెలియకుండా వారు సెలక్ట్ చేసుకున్న కొంతమందికి మాత్రమే ఎగ్జామ్ కండక్ట్ చేసినట్లు చేసి అందరికీ ఎగ్జామ్ నిర్వహించకుండా కొంతమందికి మాత్రమే పరీక్ష నిర్వహిస్తూ వారు అనుకున్న వ్యక్తులకే ఉద్యోగాల నియామక పత్రాలు అందజేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అదేవిధంగా ఇట్టి విషయాలను ప్రశ్నిస్తే ప్రశ్నించిన విద్యార్థి సంఘ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి నిర్బంధాలకు గురి చేయడం తగదన్నారు. కావున తక్షణమే యూనివర్సిటీలో 19వ నిబంధన ప్రకారం 100 పోస్టులకు ఒక ఏజెన్సీ చొప్పున మూడు ఏజెన్సీలకు అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ఎంపిక బాధ్యతలను అప్పగించాలని భార్గవ్ గ్రాఫిక్స్ ఏజెన్సీ వారు ఈ నెలలో చేపట్టినటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఎంపిక అక్రమంగా జరిగిందని ఆరోపించారు. ఇట్టి ఏజెన్సీ పై వెంటనే ఉద్యోగుల ఎంపిక ను పూర్తిగా రద్దు చేసి రీ నోటిఫికేషన్ ఇచ్చి మెరిట్ గల నిరుద్యోగులకు న్యాయం చేయాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ఇట్టి విషయంపై విచారణ జరిపి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కోట ప్రసాద్ మాదిగ, బీసీ సంఘం నాయకులు రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 2028లో తెలంగాణలో మన బహుజనల రాజ్యం రావాలంటే ఆ మూడు ప్రధాన పార్టీలు కాకుండా మనము ఏం చేయాలి

హైదరాబాద్ (మన కర్తవ్యం ప్రతినిధి )మే 27

2014 నుంచి తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ పరిపాలించింది తర్వాత 2024 నుంచి కాంగ్రెస్ పరిపాలన చేస్తుంది అప్పుడు వేల్మదొర పోయి రెడ్డి వచ్చారు కానీ ఇప్పుడు 28లో ఎవరు వస్తారు అది ప్రజల చేతి లో ఉంటదని అంటే మనము ఓట్లు అమ్ముకోకుండ ఉంటే చాలు మన ఓట్లు మనం వేసుకుంటే చాలు అది మన బహుజన బిడ్డకు ఓటు వేసి గెలిపించాలని నా మనవి ప్రతి ఒక్కరికి ఎదురుగా ఒక మంచి బహుజన నాయకుడు నిలబడి గెలిచి మన సామ్రాజ్యాన్ని సృష్టించుకుంటే అప్పుడే మన బహుజన ముఖ్యమంత్రి కాగలడు ఒక మార్పు వస్తుంది తమిళనాడులో టీవీపీపార్టీలాగా మంచి మన తెలంగాణ బహుజనల పార్టీ వచ్చినట్టు ఇక మరి మీరు ఏమి ఆలోచిస్తారో అది మీ వైపు ఉంటుంది మన పిల్లల భవిష్యత్తు కోసం కొత్త రాజ్యం రావాలి లేకపోతే మళ్లీ బిఆర్ఎస్ పోయిందని కాంగ్రెస్ పోయిందని బిజెపి తెచ్చుకుంటారా అది మీ ఇష్టం ఇట్లు మీ రమేష్ బహుజన జై తెలంగాణ జైహింద్





# ముగ్గురు అంతః రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా దేశవ్యాప్తంగా చోరీలకు పాల్పడిన కరడుగట్టిన నేరస్తులు.

దొంగలించిన కారుకు ఫేక్ నెంబర్ ప్లేట్లు, ఫేక్ ఫాస్ట్ ట్యాగ్‌లతో పోలీసులను మభ్యపెట్టే ప్రయత్నం.

ఆదిలాబాద్, కామారెడ్డి, వరంగల్ జిల్లాలలో వరుస చోరీలకు పాల్పడిన అంతః రాష్ట్ర ముఠా అరెస్ట్.

100% రికవరీ.

దొంగలించిన బంగారం విలువ దాదాపు 46,46,600 లక్షలు.

దాదాపు 33 తులాల బంగారం, 71 తులాల వెండి, ఒక కారు, 4 సెల్ ఫోన్స్, రూ 15,200 వేల నగదు, దొంగతనానికి ఉపయోగించే వస్తువులు స్వాధీనం.

వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

**ఆదిలాబాద్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 27**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న అంతః రాష్ట్ర దొంగల ముఠాను ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈరోజు స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.

**నిందితుల వివరాలు**

1. జైచంద్, తండ్రి గోకుల్ చంద్, వయస్సు 33 సంవత్సరాలు, వృత్తి ఫోన్ బిజినెస్, నివాసం ఇంద్రా క్యాంప్, త్రిలోక్‌పురి, ఈస్ట్ ఢిల్లీ. 2. ప్రేమ్ షాలిక్‌రామ్ ఖత్రి, తండ్రి షాలిక్‌రామ్, వయస్సు 35 సంవత్సరాలు, నివాసం నవ కన్యా నగర్, భారత్‌వాడా పాండి, నాగపూర్, మహారాష్ట్ర. 3. సతేంద్ర గుప్తా, తండ్రి రాజ్‌బహదూర్ గుప్తా, వయస్సు 41 సంవత్సరాలు, నివాసం రాజ్‌నగర్, ఖిల్‌గావ్, నాగపూర్, మహారాష్ట్ర.

**కేసు వివరాలలో**

ఈ నెల 23వ తేదీన ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంటిలో జరిగిన చోరీ కేసును పోలీసులు సవాల్‌గా తీసుకొని సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టి విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఈ ముగ్గురు నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలో దొంగలించిన స్విఫ్ట్ డిజైర్ కారుకు ఫేక్ నెంబర్ ప్లేట్లు అమర్చడంతో పాటు ఫేక్ ఫాస్ట్ ట్యాగ్ ఉపయోగించి రాష్ట్రాల మధ్య సంచరిస్తూ పోలీసులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసినట్లు గుర్తించారు. నిందితులు ఈ నెల 23వ తేదీన రాత్రి ఆదిలాబాద్ పట్టణానికి చేరుకొని శాంతినగర్ ప్రాంతంలో చోరీకి పాల్పడిన తర్వాత అదే రాత్రి ఆర్మూర్ ఇందలవాయి బస చేసి, మరుసటి రోజు కామారెడ్డి జిల్లాలో చోరీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం 25వ తేదీన హైదరాబాద్ ప్రాంతంలో సంచరించి, 26వ తేదీన వరంగల్ కమిషనరేట్, కాజీపేట పరిధిలో తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో భారీ చోరీలకు పాల్పడ్డారు. ఈ ముగ్గురు నిందితులు గతంలో హత్య, హత్య యత్నం, రాబరీ, చైన్ స్నాచింగ్ తదితర తీవ్రమైన నేరాలలో కూడా పాల్గొన్న కరడుగట్టిన నేరస్తులుగా, ఎన్నో సార్లు జైలుకు వెళ్లినట్టు గుర్తించడం జరిగింది. ఈ నిందితులను ఈరోజు ఉదయం 8 గంటలకు స్థానిక సిసిఐ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆపకుండా పారిపోతున్న సమయంలో వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. దొంగతనం చేసిన బంగారం విలువ ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో రూ 46,46,600 లక్షల విలువ చేస్తుందని తెలిపారు.




**స్వాధీనం చేసుకున్న ఆస్తి వివరాలు :-**

బంగారు ఆభరణాలు -- 331.900 గ్రాములు, వెండి ఆభరణాలు -- 718.700 గ్రాములు, స్విఫ్ట్ డిజైర్ కారు నెం. వీఎ-45-ూూ-0921 -- 01, రూ 15,200/- నగదు. సెల్ ఫోన్లు -- 04, ఇనుప రాడ్లు -- 02, డ్రిల్లింగ్ రాడ్ -- 01, కట్టింగ్ ప్లేయర్ -- 01, ఫేక్ నెంబర్ ప్లేట్లు -- 02, టపారియా -- 01,

**రికవరీ వివరాలు :-**

ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ క్రైం నెం. 382/2026 సెక్షన్లు 331(4), 305(ఋ) దీచీూ ప్రకారం నమోదైన కేసుకు సంబంధించిన 60.700 స్త్రఖుఎ బంగారు ఆభరణాలు స్వాధీనం. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కాజీపేట పోలీస్ స్టేషన్, ప్రశాంత్ నగర్, నీట్ ప్రొఫెసర్ ఇంట్లో. క్రైం నెం. 128/2026 సెక్షన్లు 331(4), 305(ఋ) దీచీూ ప్రకారం నమోదైన కేసుకు సంబంధించిన 270.700 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు 718.700 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం. సుబేదారి పోలీస్ స్టేషన్, విజయ్ పాల్ కాలనీ వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైం నెం. 282/2026 సెక్షన్లు 331(4), 305(ఋ) దీచీూ ప్రకారం నమోదైన కేసుకు సంబంధించిన 1.900 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం. కామారెడ్డి పోలీస్ స్టేషన్, కామారెడ్డి జిల్లా క్రైం నెం. 417/2026 సెక్షన్లు 331(4), 305(ఋ) దీచీూ ప్రకారం నమోదైన కేసుకు సంబంధించిన 4.600 గ్రాముల బంగారు ఆభరణాలు, స్వాధీనం. ఈ అంతః రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి భారీ మొత్తంలో చోరీ సొత్తును రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించిన సీఐ సునీల్ కుమార్, ఎస్ఐలు అశోక్, సంజయ్, రమేష్, హనుమంతు, సట్ల శ్రీను, జాకీర్, ఆర్ఎస్ రమేష్, రుక్మారెడ్డి, రాహత్ ఐటి కోర్ సిబ్బంది ఆర్ఎస్ఐ గోపి, కానిస్టేబుల్ త్రిశూల్ ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మీడియా సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్, ఆర్.ఎస్.ఐ గోపి, ఎస్ఐలు అశోక్, సంజయ్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధకు కుటుంబం ఆత్మహత్య

-ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య

-మృతుల్లో భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలు

-మామిడి తోటలో భార్య, ఇద్దరు పిల్లలను సంపులో పడేసి తాను ఉరివేసుకొని ఆత్మహత్య

-డోకూర్ లో విషాదం

**దేవరకద్ర, మే 26 నేషనలిస్ట్ వాయిస్:**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అప్పుల బాధకు ఓ కుటుంబం బలైపోయింది. ఎంతో హాయిగా ఉన్నా ఆ కుటుంబంలో అప్పు విశా దానిని నిలిపింది. బతుకుపై ఉన్న ఆశతో ముందు భవిష్యత్తు బాగుండాలని ఎంతో కష్టపడి బతుకుతున్న ఆ కుటుంబం ఏకంగా పరలోకానికి పయనమయింది. అప్పుల బాధ తట్టుకోలేక ఓ వ్యక్తి భార్య, తన ఇద్దరు పిల్లలను సంపులో పడేసి తాను ఆత్మహత్య చేసుకున్నాడు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండల పరిధిలోని సలికేలపురంలో ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. మృతుల కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దేవరకద్ర మండలం డోకూర్ గ్రామానికి చెందిన గంగుల నర్సిములు (40) తన భార్య పిల్లలతో కలసి సలికేలపురం శివారులో ఓ మామిడి తోటను లీజుకు తీసుకొని వ్యాపారం చేస్తున్నారు. అక్కడ తన భార్య ఎల్లమ్మ (36), కుమారుడు సాయి నిహాల్ (15), కూతురు సాహితీ శ్రీ (13)లతో కలిసి తోటలోనే ఉన్న ఓ ఇంటిలో గంగుల నర్సిములు ఉంటున్నారు. ఈ క్రమంలో వ్యాపారం కోసం కొన్ని లక్షల రూపాయల అప్పును గంగుల నర్సిములు చేయాల్సి వచ్చింది. అయితే అప్పుల బాధ ఎక్కువ కావడంతో నర్సిములు మంగళవారం అర్ధరాత్రి భార్య, కొడుకు, కూతురులను అక్కడే ఉన్న నీటి సంపులో కాళ్లు చేతులు కట్టేసి పడేశాడు. ఆ తర్వాత ఈ విషయాన్ని తమ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఇంట్లో అందర్నీ చంపేశాను.. తాను కూడా ఉరి వేసుకుంటున్నాను.. అని చెప్పి తాను కూడా అక్కడే ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో మృతుల బంధువులు, గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతుల శవాలను బుధవారం సాయంత్రం వారి స్వగ్రామానికి తీసుకెళ్లారు. గ్రామానికి చెందిన ఒక కుటుంబం అప్పుల బాధను భరించలేక బలవన్మరణానికి పాల్పడడంతో మృతుల స్వగ్రామమైన డోకూర్ లో విషాద ఛాయాలు అలుముకున్నాయి. జరిగిన సంఘటన గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. మృతుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతుల శవాల పక్కన పడి మృతుల కుటుంబ సభ్యులు రోధించిన తీరు అందరిని కలిసివేసింది. గ్రామంలోకి శవాలు తీసుకువచ్చిన వెంబడే గ్రామస్తుల రోజులలో మిన్నంటాయి.



# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన బిజగిరి షరీఫ్ దర్గా

సర్వమతాల సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి దర్గా

మత సామరస్యానికి ప్రతీక వైషమ్యాలకు చరమగీతిక

వేలాదిగా తరలిరానున్న హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి భక్తులు

**జమ్మికుంట, మే 27, నేషనలిస్ట్ వాయిస్ :**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలోని ప్రముఖ ముస్లిం పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహ్మతుల్లాహ్ అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయి. వందల ఏళ్ళ నుండి కులమతాలకతీతంగా సర్వమతాలకు వేదికగా కుల, మత, వర్గ, సామాజిక వైషమ్యాలకు అతీతంగా జరిగే ఉర్సు ఉత్సవాలకు వేదికగా నిలుస్తుంది. బిజీగిరి షరీఫ్ ఉర్సు ఉత్సవాలు నేటి నుండి శనివారం వరకు జరుగుతుంది. ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి దర్గాను దర్శించుకుంటారు. తమ కష్టాలు తొలగిపోవాలని కోరికలు నెరవేరాలని వేడుకుంటారు. వివిధ జిల్లాల నుండే కాక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుండి కూడా భక్తులు ఉర్సు ఉత్సవాలకు హాజరవుతారు.

**దర్గా ప్రాశస్త్యం**

తెలంగాణలోనే అత్యంత ప్రముఖ పుణ్యక్షేత్రం బిజిగిరిషరీఫ్ దర్గాను 11వ శతాబ్దంలో నిర్మించినారు. సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ దర్గాలో హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి రహ్మతుల్లాహ్ ఆలైతో పాటు ఆయన సోదరుడైన హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలీ వీరి కుమారులైన హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావళి, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లా అలై సమాధులున్నాయి. జమ్మికుంట పట్టణానికి తొమ్మిది కిలోమీటర్ల దూరంలో విశాలమైన గుట్టలు, ప్రకృతి రమణీయత ఆహ్లాదకరమైన వాతావరణానికి అనుసంధానమై ఈ దర్గా ఉంది. ఇస్లాంతో పాటు అల్లాహ్ సందేశాన్ని దివ్య ఖురాన్ లోనీ సూక్తులను ప్రజలకు తెలియజేస్తు మధ్యయుగాల కాలంలో అరబ్బు దేశం నుండి వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ మానవత్వమే మతం అని విశ్వమానవ సమానత్వాన్ని చాటుతు బిజిగీర్ షరీఫ్ గ్రామం చేరుకొని దర్గాను నిర్మించుకున్న హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి తన జీవిత కాలంలో ప్రదర్శించిన మహిమలు, బాధితుల పట్ల చూపిన కరుణ దయ వల్ల ఎందరో ప్రజలు సుఖ శాంతులలో జీవనం గడుపగలిగారు. హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా జిల్ హజ్ మాసంలో 10వ తేది, 28-05-2026 నుండి మూడు రోజుల పాటు ఉర్సు ఉత్సవాలు జరుగుతాయి. నిష్టలతో వేడుకునే భక్తుల కోరికలను హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి తీర్చుతారని ప్రసిద్ధి.

**ఉర్సు ఉత్సవాలు**

ఉర్సు ఉత్సవాల సందర్భంగా గురువారం బక్రీద్ పండుగ రోజున సాయంత్రం గుసుల్ షరీఫ్ కార్యక్రమం నిర్వహిస్తారు. దర్గా ముతావళి మహ్మద్. అక్బర్ అలీ దర్గా కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో జరిగే చాదర్ గుల్ కార్యక్రమంలో దర్గా ముజావర్లు హైద్రబాద్ నుండి తెచ్చిన చాదర్లు గురువారం సాయంత్రం ప్రత్యేకంగా దర్గాలోని సమాధులకు అలంకరించనున్నారు. గురువారం రాత్రి కొత్తగూడెం వాస్తవ్యులైన శ్రీ కీ।శే.గాజి గోవర్ధన్ మిత్ర బృందం సుమారు మూడువేల మంది భక్తులకు అన్నదానం చేయనున్నారు. గురువారం బక్రీద్ పర్వదినం రాత్రి ముఖ్యఘట్టమైన సంధల్ షరీష్ (గ్రంధలేవనం) ను మొల్లపల్లె, పెద్ద బిజిగిరి షరీఫ్ గ్రామాల నుండి ఉత్సాహపూరిత వాతావరణంలో భక్తుల మేళతాళాల మధ్య సంధల్ ను ఊరేగింపుగా దర్గాకు తీసుకొచ్చి భక్తిశ్రద్ధలతో సమాధులకు అలరింపజేస్తారు. ఉర్సు సందర్భంగా మహ్మద్ ప్రవక్త ఉపదేశాలను అలపిస్తూ ఖవ్వాలి సమ్మేళనాలు జరుపుతారు. ప్రముఖ ఖవ్వాలి పార్టీ నాందేడ్ కు చెందిన మహ్మద్ సలీమ్, మహారాష్ట్రలోని లాతూర్ పాషా బృందం ఖవ్వాలిలు అలపించనున్నారు.



**భక్తుల నమ్మకం**

ప్రజల భక్తి విశ్వాసాలకు చారిత్రక చిహ్నంగా నిలిచిన ఈ దర్గా పై భక్తులకు ఎనలేని విశ్వాసం ఉంది. దర్గాలో జరిగే ఉర్సు ఉత్సవాలకు హిందు, ముస్లిం, క్రిస్టియన్లు, సిక్కు తదితర అన్ని మతాల భక్తులు హాజరవుతుంటారు. దర్గా షరీఫ్ మన దేశంలోని మత సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తోంది. అనేక రుగ్మతలు దీర్ఘకాలిక రోగాలు, మానసిక రోగాలు నయం కావాలని ఇక్కడ వేడుకుంటారు. ఆరోగ్యం కుదటపడిన తర్వాత " కందుర్లు " పేరిట తమ మొక్కులు తీర్చుకొంటారు. కొత్తగూడెంకు చెందిన భక్తుడు కీ!!శే. గాజి గోవర్ధన్ గారీ మిత్రబృందం వారు గత 19 సంవత్సరాల నుండి ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్నదానం చేస్తున్నారు.

**ఉర్సు ఉత్సవాలకు హాజరుకానున్న ప్రజాప్రతినిధులు**

దర్గా ఉర్సు ఉత్సవాల కార్యక్రమానికి శుక్రవారం ఉదయం హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, జమ్మికుంట తహసిల్దార్ ఎన్ వెంకట్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగూరి ప్రశాంత్, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ముంతాజ్ అలీ జావిద్, బిజిగిరి షరీఫ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచపల్లి వనజ-రాజయ్య, బిజిగిర్ షరీఫ్ గ్రామ కార్యదర్శి ఇంగ్లే రాజు తదితరులు దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించి ఉత్సవాలలో పాల్గొనున్నారు.

**ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేక బందోబస్తు**

ఉర్సు ఉత్సవాలకు పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ పోలీస్ బందోబస్తు నిర్వహించనున్నారు.

**ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు**

దర్గా ఉర్సు ఉత్సవాలు జరుపుటకు దర్గా ముతవల్లి కమిటీ దర్గాను, చారిత్రాత్మక కట్టడాలకు రంగులు వేయించారు. దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు త్రాగునీరు, వైద్యం, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సౌకర్యం, జనరేటర్, వసతి, బస్సు సౌకర్యం విస్తృతంగా ఏర్పాట్లను చేస్తున్నట్టు దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా ముతవల్లి కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి నయిముద్దీన్, షాహుస్సేన్, సర్వర్, సభ్యులు మహమ్మద్ లతీఫ్ హుస్సేన్, ఇమ్రాన్ హుస్సేన్, ఆజమ్, జలీల్, తాజ్ తదితరులు పాల్గొననున్నారు.

# రేపు జరగబోయే బక్రీద్ పర్వదినాని కి తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది

## ఏ సి పి కే.శశాంక్ రెడ్డి.

## సికింద్రాబాద్, చిలుకల గూడా పోలీస్ స్టేషన్,

**తెలంగాణ మే 26 నేషనలిస్ట్ వాయిస్:**

చిలకలగూడ లోని ఈద్గా వద్ద రేపు జరగబోయే బక్రీద్ నమాజు సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది, ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు కోఆర్డినేషన్తో తగిన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది, రూట్ లో ఎక్కడైనా వాహనాలు నిలిపి ఉంటే వాటిని తొలగించవలసిందిగా యజమానులకు తెలియజేయడం జరిగింది, తగిన ఏర్పాట్లను చేసి నమాజ్ కు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో చిలకలగూడ ఏసీపీ కే.శశాంక్ రెడ్డి, చిలుకలగూడ ఎస్హెచ్ఓ రామకృష్ణ, ఎస్సైలు రాకేష్, నాగరాజు మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



# జమ్మికుంట మున్సిపాలిటీలో గాడి తప్పిన పాలన

## మున్సిపల్ సమస్యల పరిష్కారంలో పాలకవర్గం విఫలం

## కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్

**జమ్మికుంట, మే 27, నేషనలిస్ట్ వాయిస్ :**

జమ్మికుంట పట్టణంలోని 30 వార్డులలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో పాలకవర్గం పూర్తిగా విఫులమైందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ అన్నారు. బుధవారం పట్టణంలోని సమస్యల పరిష్కారానికై స్థానిక మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధిగా పనిచేస్తామని చెప్పినటువంటి మున్సిపల్ పాలకవర్గాలు పూర్తిగా విఫలమైతున్నారని. దానికి ఉదాహరణ జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులో డ్రైనేజ్ సమస్యతో పాటు పోలీస్ క్వార్టర్ సమీపంలో పందుల బెడద వలన చిన్నపిల్లలకు వాటితో ప్రమాదం ఉందని అన్నారు. పందులు ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలంలో జమ్మికుంట పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డ్ కాలనీ, అంబేద్కర్ కాలనీ, కొత్తపల్లిలోని పలు వార్డులు వర్షపు నీటితో నిండి మురికి నీరు ఇండ్లలోకి వస్తుందని. అదేవిధంగా పట్టణంలోని పలు వార్డులలో మురికి కాలువలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిన పట్టణ సమస్యల పరిష్కరించడంలో విఫలమయ్యారని. సమస్యల ధ్యేయంగా పనిచేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలం చెందారని అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పన్నులు కట్టించుకోవడంలో రాష్ట్రంలో తొలి మున్సిపాలిటీగా రికార్డులకు ఎక్కినటువంటి మున్సిపాలిటీ.. సమస్యలు పరిష్కరించడంలో చిట్టచివరి స్థానంలో ఉందని దీనికి పాలకవర్గాలు అదేవిధంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కొత్త పాలకవర్గం ఒక కొత్త ప్రణాళిక తో అన్ని వార్డులను సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి డ్రైనేజ్ సమస్యతో పాటు సీసీ రోడ్లు అదేవిధంగా పట్టణంలోని అర్హత ఉన్నటువంటి ప్రజలకు పింఛన్లు గాని ఇందిరమ్మ ఇల్లు గాని , ఇంటి నిర్మాణానికి అనుమతి పత్రం కానీ ఇంకా ఏ సమస్యలైనా కూడా వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ డివిజన్ నాయకులు జీడి సదానందం లతోపాటు తదితరులు పాల్గొన్నారు.




# సమయోచితంగా స్పందించి మహిళ ప్రాణాలను కాపాడిన

## బ్లూ కోల్ట్స్ సిబ్బందిని అభినందించిన మోమిన్‌పేట్ సీఐ జి. వెంకట్

**వికారాబాద్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 27**

కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించిన ఒక మహిళను సమయస్ఫూర్తితో కాపాడి, ప్రాణదానం చేసిన మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్లూ కోల్ట్స్ సిబ్బందిని మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) జి. వెంకట్ గారు ప్రత్యేకంగా అభినందించారు. మోమిన్‌పేట్ పరిధిలోని ఎన్కతల గ్రామానికి చెందిన పమగల్ల ప్రియలత (24) అనే మహిళ, కొన్ని అపార్థాల కారణంగా తన భర్త సందీప్ రెడ్డితో గొడవపడింది. తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె రాత్రి 8:15 గంటల సమయంలో తన తల్లితో కలిసి ఇంట్లో నుండి స్కూటీపై మోమిన్‌పేట్ వైపు వేగంగా బయలుదేరింది. కొంత దూరం వెళ్లిన తర్వాత రోడ్డు పక్కన స్కూటీని నిలిపివేసి, ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో వేగంగా పొలాల్లోకి పరుగెత్తింది. అదే సమయంలో ఆ మార్గంలో రాత్రి సమయ గస్తీ (పెట్రోలింగ్) నిర్వహిస్తున్న మోమిన్‌పేట్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది పిసి 6786 వి. రవికుమార్, పిసి 11515 కె. శ్రీశైలం ఆ మహిళ ప్రవర్తనను, ఆమె పొలాల్లోకి పరుగెత్తడాన్ని గమనించారు. ప్రమాదాన్ని శంకించిన బ్లూ కోల్ట్స్ పోలీసులు వెంటనే ఆమెను అనుసరిస్తూ పొలాల్లోకి వెళ్లారు. అప్పటికే ఆ మహిళ సమీపంలోని ఒక వేప చెట్టుకు తన చున్నీతో ఉరి వేసుకునేందుకు ప్రయత్నించింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఆమె తల్లితో కలిసి అత్యంత వేగంగా స్పందించి, ఉరితాడును తొలగించి ఆమె ప్రాణాలను కాపాడారు. ఆ తర్వాత సదరు మహిళను సురక్షిత ప్రాంతానికి చేర్చి, జీవితం పట్ల ధైర్యం కల్పించేలా పోలీసు సిబ్బంది ఆమెకు సరైన రీతిలో కౌన్సిలింగ్ నిర్వహించారు. తాత్కాలిక ఆవేశంలో ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని, కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని నచ్చజెప్పారు. అనంతరం ఆమెను సురక్షితంగా కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి పంపించివేశారు. చీకటి సమయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించి, క్షణాల వ్యవధిలో స్పందించి ఒక అమాయక ప్రాణాన్ని కాపాడిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు వి. రవికుమార్, కె. శ్రీశైలంల సమయస్ఫూర్తిని, కర్తవ్య దీక్షను సీఐ జి. వెంకట్ ఈ సందర్భంగా అభినందించినారు.



## గంట ప్రభాకర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన

**కేసముద్రం మే 27 నేషనలిస్ట్ వాయిస్:**

కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవ రెడ్డి సోదరుడు గంట ప్రభాకర్ రెడ్డి ఆకస్మిక మరణించడంతో వారి నివాసానికి వెళ్ళి గంటా ప్రభాకర్ రెడ్డి భౌతికయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్ గంటా ప్రభాకర్ రెడ్డి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి సేవలను గుర్తు చేశారు....ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,గ్రామ సర్పంచులు,జిల్లా నాయకులు ,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.....



## రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### ధాన్యం అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 27**

నిజామాబాద్, మే 27 : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని సాయి రాజలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్లును కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల లోడ్ల ధాన్యం వచ్చింది, వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లు ఆవరణలో ధాన్యం లోడ్లతో కూడిన లారీలు నిలిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఎక్కువ సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని వెంటదివెంట దిగుమతి చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. లేనిపక్షంలో ఆరు బయట, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. అన్ లోడింగ్ లో జాప్యానికి తావులేకుండా పర్యవేక్షణ జరపాలని, రోజువారీగా తనకు నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.



## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ, ఆర్పిఐ(ఏ) కూటమి పొత్తుపై చర్చలు

**హైదరాబాద్, మే 27: నేషనలిస్ట్ వాయిస్**

కేంద్రంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) భాగస్వామ్య పక్షాలు తెలంగాణలో కలిసి నడవడానికి ఒక బలమైన పునాది పడిందని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వర రావు గౌడ్, టి.రాజ్ కుమార్ లు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న ఆర్పిఐ (ఏ) జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి రాందాస్ అథవాలే ఆదేశాల మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావును కలిసి చర్చించారు. అనంతరం వారు వినతి పత్రాన్ని రాంచంద్రరావుకు అందజేశారు. ఈ సందర్భంగా పేరం శివనాగేశ్వర రావు గౌడ్ మాట్లాడుతూ... వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు, భవిష్యత్తులో తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఇరు పార్టీలు కలిసి పనిచేయడానికి పొత్తుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. పొత్తు అంశాన్ని తెలంగాణ బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో చర్చించి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని రాంచందర్ రావు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.




## వరి మరియు మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన

### ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 27,నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ,పౌరసరఫరాల శాఖల అధికారులతో మరియు రైస్ మిల్లర్లతో,లారీ అసోసియేషన్ వారితో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ గురించి సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ,పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లు 80 శాతం వరకు పూర్తయిందని మిగిలిన కొనుగోళ్లు పూర్తి స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయాలని దానికి అనుగుణంగా చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అదేవిధంగా ధాన్యం దిగుమతి విషయంలో రైస్ మిల్లర్లు వేగం పెంచాలని రైస్ మిల్లర్లను కోరడం జరిగిందని అన్నారు. ధాన్యం వర్షాల ద్వారా తడిచిన,రంగు మారిన కొనుగోలు చేస్తామని రైతులు ఎవరూ అధైర్యపడవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు సరఫరా చేసే విషయంలో లారీ అసోసియేషన్ వారు సహకరించాలని రైతులను ఎవ్వరూ ఇబ్బందులకు గురిచేయవద్దని తెలిపారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎప్పటికప్పుడూ సమీక్షలు నిర్వహిస్తూ పారదర్శకంగా మరియు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని గుర్తు చేశారు.రైతులు ఎవ్వరూ ప్రతిపక్షాల కల్లబొల్లి అసత్యపు మాటలను నమ్మవద్దని రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గుర్తు చేశారు.ఈ సమీక్షా సమావేశంలో పౌరసరఫరాల శాఖ డి.ఎం శ్రీకాంత్ రెడ్డి,,శ్రీనాథ్ అధికారులు,రైస్ మిల్లుల యజమానులు,లారీ అసోసియేషన్ వారు మరియు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయం ఊబకాయం ఉన్న వ్యక్తికి అధునాతన పద్ధతిలో భుజం ఆపరేషన్

**ప్రైవేట్ ఆసుపత్రులకు తీసిపోని ప్రభుత్వ వైద్యం**

**వైద్య రంగంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సరికొత్త రికార్డు**

**త్వరలోనే లేజర్ సర్జరీలు ప్రారంభం సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, మే 27,నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి అరుదైన వైద్య విజయంతో సరికొత్త రికార్డు సృష్టించింది.ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఎంతో క్లిష్టమైనదిగా భావించే ఒక అరుదైన భుజం శస్త్రచికిత్సను జిల్లా ఆసుపత్రి వైద్యుల బృందం అత్యంత విజయవంతంగా పూర్తి చేసింది. రోగి పరిస్థితి,శారీరక సమస్యలను సవాల్‌గా తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చూపిన చొరవ స్థానికంగా తీవ్ర ప్రశంసలు అందుకుంటోంది.పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన 50 సంవత్సరాల ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.ఆయన కుడి భుజం భాగం పూర్తిగా ఫ్రాక్చర్ కావడంతో చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి వచ్చారు.ఆర్థోపెడిక్ విభాగం వైద్యులు వెంటనే స్పందించి ఎక్స్-రే,ఇతర పరీక్షలు నిర్వహించి భుజం ఎముక తీవ్రంగా విరిగినట్లు నిర్ధారించారు.అయితే,సదరు పేషెంట్ దాదాపు 120 కిలోల ఊబకాయం కలిగి ఉండటం వైద్యులకు పెద్ద సవాల్‌గా మారింది.మూడు రోజుల క్రితం సాధారణ పద్ధతిలో 'బ్రాకియల్ ప్లెక్సస్ బ్లాక్' ద్వారా మత్తు ఇవ్వడానికి ప్రయత్నించగా,ఊబకాయం కారణంగా ఆ బ్లాక్ పనిచేయలేదు. పోనీ జనరల్ అనస్థీషియా (పూర్తి మత్తు) ఇద్దామా అంటే, సదరు పేషెంట్‌కు ఒక రకమైన మత్తుమందు పడదని (అలర్జీ/ప్రతికూలత) వైద్యులు గమనించారు. దీంతో ఎలాగైనా లోకల్ బ్లాక్ ద్వారానే సర్జరీ చేయాలని వైద్యుల బృందం ఒక స్థిర నిర్ణయానికి వచ్చింది.

**అల్ట్రాసౌండ్ టెక్నాలజీతో విజయవంతంగా మత్తు**

ఈ క్లిష్ట పరిస్థితిని అధిగమించడానికి జిల్లా ఆసుపత్రి వర్గాలు ప్రత్యేకంగా లోకల్ అనస్థీషియా బ్లాక్‌లో నిష్ణాతులైన ప్రముఖ వైద్యులు డాక్టర్ మహేశ్వర్ రెడ్డి గారిని ఆసుపత్రికి పిలిపించారు.ఆయన కోసం ప్రత్యేకంగా ఒక అధునాతన అల్ట్రాసౌండ్ మెషిన్‌ను తెప్పించి, దాని సహాయంతో అత్యంత ఖచ్చితత్వంతో రోగికి మత్తు (బ్లాక్) ఇవ్వడం జరిగింది.

**నిపుణుల ఆధ్వర్యంలో ఓఆర్ఐఎఫ్ శస్త్రచికిత్స**

భుజం జాయింట్ ఆపరేషన్లు కేవలం ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఆర్థోపెడిక్ సర్జన్లు మాత్రమే చేయగలరు.జిల్లా ఆసుపత్రిలోని సీనియర్ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ కుమార్ గౌడ్ వైద్యుల బృందం ఈ బాధ్యతను భుజానికెత్తుకుంది.రోగికి మత్తు ఇచ్చిన అనంతరం ఓ ఆర్ ఐ ఎఫ్ సి సి స్క్రూ ప్లేటింగ్ అనే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రక్రియలో విరిగిన ఎముక భాగాలను తిరిగి యథాస్థానానికి చేర్చి, ఎంతో ఖరీదైన, ప్రత్యేకమైన ప్లేట్లు మరియు స్క్రూల సహాయంతో ఎముకను స్థిరపరిచారు.ఈ అరుదైన శస్త్రచికిత్సలో ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ కుమార్ గౌడ్, డాక్టర్ వినయ్, డాక్టర్ మేఘనలతో పాటు అనస్థీషియా నిపుణులు డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ భవాని, డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ప్రాణాలతో ముడిపడి ఉన్న ఇంతటి క్లిష్టమైన సర్జరీని విజయవంతం



చేసిన వైద్య బృందాన్ని, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

**త్వరలోనే లేజర్ సర్జరీలు ప్రారంభం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్**

"ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించడమే మా లక్ష్యం.త్వరలోనే జిల్లా ఆసుపత్రిలో పైల్స్ మరియు ఫిస్టులా లాంటి కిందభాగం సమస్యలకు అత్యాధునిక 'లేజర్ సర్జరీ' సేవలను ప్రారంభించబోతున్నాం."ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరూ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2డీ ఎకో, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ సేవలు,ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు మరియు రూట్ కెనాల్ వంటి దంత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సేవలు పొందడంలో రోగులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను కలవవచ్చని ఆయన స్పష్టం చేశారు.

**లంచాలు ఇస్తే సహించేది లేదుఫిర్యాదు చేయండి**

సరికొత్త వైద్య సేవలతో పాటు ఆసుపత్రి పరిపాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు సూపరింటెండెంట్ తెలిపారు. పేషెంట్లు హాస్పిటల్‌లో ఉన్న సమయంలో సానిటేషన్ (పారిశుధ్యం) గురించి గానీ, వాష్ రూమ్స్ శుభ్రత విషయంలో గానీ ఎవరైనా సిబ్బంది డబ్బులు అడిగితే రూపాయి కూడా ఇవ్వవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే హాస్పిటల్‌లో ఎలాంటి సమస్య ఉన్నా రోగుల బంధువులు నేరుగా నర్సింగ్ సూపరింటెండెంట్‌ను, ఆర్ఎమ్ఓ ని లేదా తనను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ఒకవేళ నేరుగా చెప్పలేని పక్షంలో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 'కంప్లైంట్ బాక్స్' (ఫిర్యాదుల పెట్టె) లో తమ ఫిర్యాదులను రాతపూర్వకంగా వేయవచ్చని,వాటిపై తక్షణమే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకముల వైద్య సేవలు, శస్త్రచికిత్సలు పూర్తిగా ఉచితమని, ఎవ్వరికీ ఎలాంటి లంచాలుఇవ్వరాదని డాక్టర్ కె. శ్రీధర్ ఈ ప్రకటన ద్వారా ప్రజలకు స్పష్టం చేశారు.

## హైదరాబాద్ నగరంలో కాలుష్య రహిత ప్రజా రవాణాను పెంపొందించే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ





**హైదరాబాద్. మే 26 నేషనలిస్ట్ వాయిస్:**

హైదరాబాద్ నగరంలో కాలుష్య రహిత ప్రజా రవాణాను పెంపొందించే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (౧+ూ=జ) మరో కీలక అడుగు వేసింది. గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా కూకట్‌పల్లి డిపోకు చెందిన 60 నూతన ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. బస్సుల ప్రారంభోత్సవం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో హైదరాబాద్ నగరం వాయు కాలుష్యం కోరల్లో చిక్కుకుని మరో ఢిల్లీలా మారకూడదనే ఉద్దేశంతోనే పర్యావరణహిత ఎలక్ట్రిక్ బస్సులను పెద్ద ఎత్తున అందుబాటులోకి తెస్తున్నామని ప్రకటించారు. ప్రస్తుతం ఒక్క హైదరాబాద్‌లోనే 540 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1050 ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయని ఆయన వెల్లడించారు.కార్మిక సంక్షేమం గురించి మంత్రి మాట్లాడుతూ త్వరలోనే ఆర్టీసీ కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు నిర్వహిస్తామని, ఆ తర్వాత ఎన్నికైన సంఘాలతో కలిసి ఆర్టీసీ విలీన ప్రక్రియను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. కార్మికులకు పీఆర్సీ (ౄ=జ) అమలుతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రతి రెండో మంగళవారం ప్రత్యేకంగా సమయం కేటాయించనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ ఈవీ బస్సుల విస్తరణలో భాగంగా ప్రధాన డిపోలు మరియు బస్టాండ్‌లలో అత్యాధునిక ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం లేని ప్రయాణాన్ని అందించడంతో పాటు, ప్రయాణికులకు అత్యంత సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణ అనుభవాన్ని ఈ ఈవీ బస్సులు కల్పిస్తాయని నాగిరెడ్డి వెల్లడించారు.ఈవీ బస్సుల విస్తరణలో భాగంగా ప్రధాన డిపోలు మరియు బస్టాండ్‌లలో అత్యాధునిక ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం లేని ప్రయాణాన్ని అందించడంతో పాటు, ప్రయాణికులకు అత్యంత సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణ అనుభవాన్ని ఈ ఈవీ బస్సులు కల్పిస్తాయని వెల్లడించారు. సంస్థను లాభాల బాటలో నడిపిస్తూనే, ప్రయాణికులకు సురక్షితమైన మరియు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయని, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ నాగిరెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్,కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కలెక్టర్ మను చౌదరి లు నూతన బస్సుల్లో ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్,కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఆర్టీసీ ఈడీ లు సిహెచ్.వెంకన్న, రాజశేఖర్ లతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు."పీఆర్ఓ. టీజీఎస్ ఆర్టీసీ"

## కరాటే విజేతలను ఘనంగా సన్మానించిన కరాటే మాస్టర్ ఎస్కె జలీల్


**హుజురాబాద్, మే 27, నేషనలిస్ట్ వాయిస్ :**

గ్లోబల్ శోటోకాన్ కరాటే డు ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతూ.. కరీంనగర్ జిల్లా పరిధిలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో సూపర్ ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని బహుమతులు సాధించిన హుజురాబాద్ విద్యార్థులకు ముఖ్య అతిథులు ప్రజా సంఘ నాయకుల ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కరాటే పోటీలలో వివిధ జిల్లాల నుండి కరాటే విద్యార్థులు పాల్గొని వివిధ ఈవెంట్ కేటగిరీలలో హుజురాబాద్ కు చెందిన విద్యార్థులు కటాస్ లో 5 గోల్డ్ మెడల్స్, స్పారింగ్ లో మూడు సిల్వర్, కటాస్ మెడల్ లో మూడు బ్రాంచ్. మొత్తం 11 బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రజా సంఘ నాయకులు రత్నం మాట్లాడుతూ, సమాజంలో అమ్మాయిలకి కరాటే అవసరం అని అన్నారు. సమాజంలో అమ్మాయిల పైన జరుగుతున్న దాడులను అరికట్టాలంటే ప్రతి ఒక్క అమ్మాయి ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని చెప్పారు. చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మాజీ పిఈటి రాజిరెడ్డి, 17వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, మహాత్మ జ్యోతిరావు పూలే మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, కొలిపాక సమ్మయ్య, కో-ఆప్షన్ సభ్యులు జమదగ్ని, సోషల్ మీడియా లక్షణమూర్తి, కాంగ్రెస్ మైనార్టీ నాయకురాలు కరీమా, గోస్కుల మధు, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధుని అనుమానాస్పద మృతి

**కేసముద్రం,మే 27,నేషనలిస్ట్ వాయిస్:**



కల్వల గ్రామంలో వృద్ధుని అనుమానాస్పద మృతి కేసముద్రం ఎస్ఐ కె.క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 8:30 గంటలకు కల్వల గ్రామస్తుడైన గంట ప్రభాకర్ రెడ్డి 70 తన ఇంటిలో అనుమానాస్పదంగా చనిపోయి ఉండగా అతని ఇంటికి పని నిమిత్తం వెళ్ళిన శ్రీ రామ్ రమేష్ అనే వ్యక్తి ప్రభాకర్ రెడ్డి చనిపోయి ఉండటం చూసి అతని తమ్ముడైన గంటా గోపాల్ రెడ్డి కి విషయం ఫోన్ ద్వారా తెలియజేయగా అతను వచ్చి చూసేసరికి మృతుడు తన ఇంట్లోని బెడ్ పైన అనుమానాస్పదంగా చనిపోయి పడి ఉన్నట్లు మృతుని తమ్ముడు గంట గోపాల్ రెడ్డి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా కె.క్రాంతి కిరణ్ తెలిపారు.

## పరామర్శ

**జమ్మికుంట, మే 27, నేషనలిస్ట్ వాయిస్ :**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ సలీం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. సలీం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సలీం కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని రియాజ్ తెలిపారు. ఆయన వెంట వెనుకబడిన తరగతుల (ఏ,బీ ఁఈ) రిజర్వేషన్ల రాష్ట్ర కన్వీనర్ మహమ్మద్ అంకూస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రమేష్, దుబ్బ మల్లన్న దేవస్థానం చైర్మన్ ముద్దమల్ల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ సలీం పాషా, బండి పవన్, విద్యావేత్త మహమ్మద్ అంకుష్ తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగ నేపథ్యంలో సమన్వయ సమావేశం నిర్వహించిన సైబరాబాద్ సీపీ

**శేర్లింగంపల్లి నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 27**



రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా పండుగను ప్రశాంతంగా, పరిశుభ్రంగా నిర్వహించేందుకు సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ ఆధ్వర్యంలో సీఎంసీ, రెవెన్యూ, వెటర్నరీ శాఖ అధికారులతో మంగళవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ పోలీస్ అధికారులు, ఎస్‌హెచ్‌వోలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా పరిశుభ్రత, ప్రజారోగ్యం, జంతు వ్యర్థాల సక్రమ నిర్వహణపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈద్‌గాహ్‌లు, మసీదులు మరియు నివాస ప్రాంతాల వద్ద జంతు వ్యర్థాల సేకరణ కోసం మందమైన నల్ల పాలిథిన్ కవర్లు అందుబాటులో ఉంచడం, వ్యర్థాల తరలింపుకు తగిన వాహనాలను ఏర్పాటు చేయడం వంటి అంశాలపై అధికారులు చర్చించారు. అలాగే రోడ్లు, ప్రజా ప్రదేశాల శుభ్రత కోసం తగినన్ని వాటర్ ట్యాంకర్లు, పారిశుధ్య సిబ్బందిని నియమించడం, అవసరమైన చోట్ల బ్లీచింగ్ పౌడర్ వినియోగించడం ద్వారా దుర్వాసన నివారణతో పాటు పరిశుభ్రతను కాపాడాలని సూచించారు. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగను ప్రజలందరూ ప్రశాంతంగా, సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. పండుగ సందర్భంగా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఈద్‌గాహ్‌లు, మసీదులు, నివాస ప్రాంతాల వద్ద జంతు వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా అధికారులు సూచించిన విధంగా పాలిథిన్ కవర్లలో సేకరించాలని తెలిపారు. వ్యర్థాల తొలగింపు, రోడ్ల శుభ్రత, పారిశుధ్య నిర్వహణ కోసం సీఎంసీ, రెవెన్యూ, వెటర్నరీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని చూసించారు. పండుగ సమయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య సిబ్బంది, వాటర్ ట్యాంకర్లు, వ్యర్థాల తరలింపు వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన చోట్ల బ్లీచింగ్ పౌడర్ వినియోగించి పరిశుభ్రతను కాపాడాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రజలు కూడా పోలీసులకు, సంబంధిత శాఖల అధికారులకు సహకరించి పరిశుభ్రత, ప్రజారోగ్యం, సామరస్య వాతావరణాన్ని కాపాడాలని సీపీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో ఎస్ బి డీసీపీ సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, సీ ఏ ఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్ ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీలా తాకిడికి,

**ఎరువుల అధికారులు సరి అయిన క్రమంలో అందజేస్తామన్న యాజమాన్యం**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 27,నేషనలిస్ట్ వాయిస్:**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం రోజున వివిధ ఎరువుల దుకాణాలను అనుసరించి మండల టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపాస్ మెషిన్ ఎరువుల నిల్వలు, రికార్డులు, బిల్లులు తదితర వివరాలను పరిశీలించారు. ఎరువుల యాజమాన్యాలు యూరియాను వ్యవసాయ రైతులకు మాత్రమే విక్రయించాలి. లేదా, వ్యవసాయేతర వ్యక్తులకు విక్రయిస్తే మాత్రం ఎరువుల యజమాన్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులకు క్రమంగా బిల్లులు ఇవ్వాలి అంటూ బిల్లుల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని చెప్పారు. బిల్లుల విషయంలో పరిశీలిస్తూ రైతులకు వెంట వెంట ఎరువు కొన్న రైతుకు వెంటనే బిల్లులు ఇవ్వాలంటూ బుక్కులు పరిశీలించారు. ఈ టాస్క్ ఫోర్స్ బృందంలో బుగ్గారం వ్యవసాయ అధికారి అక్షిత, మరియు బుగ్గారం పోలీసు స్టేషన్ హెడ్ కాన్స్టేబుల్ శ్రీనివాస్ రావు, రెవెన్యూ అధికారి సురేందర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు



# నవనాథపురం నూతన కార్యవర్గానికి సన్మానం

**సన్మానించిన అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్**

**ఆర్మూర్,నేషనలిస్ట్ వాయిస్, మే 27:-**

ఆర్మూర్ నవనాథపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లో గల అయ్యప్ప ఫౌండేషన్ కార్యాలయంలో బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుంకరి గంగా మోహన్, గౌరవ అధ్యక్షులు సాత్ పుతే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్, కార్యదర్శి మ్యాకల దినేష్, కోశాధికారి తొగర్ల రాజేందర్, సలహాదారులు బారడ్ గణేష్, సభ్యులు గట్ల వినోద్, గోజూరు మహిపాల్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ నవనాథపురం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం క్లబ్ లోని జర్నలిస్టుల కోసం పనిచేయాలని కోరారు. జర్నలిస్టులు వాస్తవాలను ప్రతిబింబించేలా సమస్యలను వెలుగులోకి తేవాలన్నారు. దీనివల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తమ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరారు. నవనాథపురం ప్రెస్ క్లబ్ కు తన సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. రాబోయే రోజులలో అయ్యప్ప ఫౌండేషన్ ద్వారా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చేపూర్ గణేష్, సభ్యులు అలిశెట్టి నరేష్, ఆర్ఆర్ మోహన్, లింగారెడ్డి, సింగ్, సన్నీ పాల్గొన్నారు.





# బీసీలు బలహీనవర్గాలు కాదు... బలమైన వర్గాలు

**రాజమండ్రి నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 27**

విభేదాలు వీడి ఐక్యంగా నిలవాలి 51 శాతం జనాభా ఉన్నా ఎందుకు వెనుకబడుతున్నామనే ఆత్మ పరిశీలన బీసీ సంఘాలు చేసుకోవాలిబీసీలు అధికారంలోకి వస్తే ఎంతో ఆనందిస్తాను రాజమండ్రిలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశమైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనాభాపరంగా మెజారిటీ శాతాన్ని కలిగి ఉండి, ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తున్న బీసీలు బలహీన వర్గాలు కాదు. సమాజానికి వారే అత్యంత బలమైన వర్గాలు. బీసీలకు ఆర్థిక పరిపుష్టి లభించినప్పుడే నిజమైన రాజకీయ సాధికారత సిద్ధిస్తుంది. బీసీ సముదాయంలో ఉన్న అన్ని ఉప కులాలు, సామాజిక వర్గాలు విభేదాలను పక్కనబెట్టి ఐక్యంగా ముందుకు సాగాల'ని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని రాజమండ్రిలో కలిసి, వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణకు సంబంధించిన పలు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "దేశ జనాభాలో 51 శాతానికి పైగా ఉన్న బీసీలు, అంతటి భారీ సంఖ్యాబలం ఉండి కూడా ఎందుకు బలమైన అధికారంలోకి రాలేకపోతున్నారో అన్ని బీసీ సంఘాలు తీవ్రంగా ఆలోచించాలి. బీసీ సామాజిక వర్గంలో ఎన్నో ఉప కులాలు ఉన్నాయి. వారిలో ఏ ఒక్కరికి పదవులు లేదా ఉన్నత అవకాశాలు వచ్చినా మన వాళ్లకే దక్కాయి అని సంతోషించే విశాల హృదయం అందరిలో రావాలి. అలా భావించినప్పుడే బీసీల మధ్య అంతర్గత కుమ్ములాటలు ముగుస్తాయి. మనలో ఒకరు ఎదుగుతుంటే మిగతావారు ప్రోత్సహించాల్సింది పోయి, కిందకు లాగాలని చూస్తే సమాజంలో బీసీలు ఎప్పటికీ ముందుకు వెళ్లరు. బీసీలు అన్ని రంగాల్లో ఎదగాలంటే ముందుగా తమలో ఉన్న లోపాలను సరిదిద్దుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలి.

**తీర్మానాలతోనే ఐక్యత**

బీసీలు సంఘాలుగా బలమైన స్థానంలో ఉంటూ హక్కుల కోసం విజయవంతంగా పోరాటాలు చేస్తున్నప్పటికీ, రాజ్యాధికారం సాధించాలంటే ప్రతి సంఘం నుంచి చట్టబద్ధమైన తీర్మానాలు చేసుకోవడం అత్యంత అవసరం. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, ప్రతి ఉప కుల సంఘం తీర్మానాలు చేసుకుని తమ సంపూర్ణ ఐక్యతను చాటినప్పుడే ఇతరుల చేతుల్లో పావులుగా మారకుండా ఉంటారు. ఈ సత్యాన్ని గ్రహించి ప్రతి ఒక్కరూ భవిష్యత్తు కార్యాచరణ వైపు ముందడుగు వేయాలి. బీసీల అభివృద్ధి గురించి కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా వివరించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే స్వయంగా దేశ ప్రధాన మంత్రి గారే బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. దేశంలోని బీసీలందరూ బలంగా ఎదగాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆయనకు కూడా బలమైన ఆకాంక్ష ఉంటుంది. కాబట్టి బీసీలందరూ అంతర్గత విభేదాలు పక్కనబెట్టి, సంఘాల వారీగా ఏకగ్రీవ తీర్మానాలతో ఐక్యమై, తమ రాజకీయ హక్కులను సాధించుకోవాలి.



**వృత్తి ఆధారిత కులాల డీఎన్ఏలోనే అద్భుత కళా నైపుణ్యం**

వృత్తి ఆధారిత కులాల్లో అద్భుతమైన నైపుణ్యం, కళాత్మకత దాగి ఉంటాయి. నా స్నేహితుడు శ్రీ ఆనందసాయిలో ఉన్న అద్భుతమైన నైపుణ్యాన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను. విశ్వకర్మల కళాత్మకత చాలా గొప్పది. ఈ దేశంలో అద్భుతమైన గుడులు కట్టాలన్నా, జీవం ఉట్టిపడే శిల్పాలు చెక్కాలన్నా ఆ నాలుగు ఉప కులాల డీఎన్ఏ ద్వారానే సాధ్యమవుతుంది. జపాన్ దేశంలో కుమ్మరి వృత్తి చేసే వారికి సమాజంలో అత్యున్నతమైన గౌరవం ఇస్తారు. అదే తరహా గౌరవాన్ని ఇక్కడ అన్ని వృత్తి కులాల వారికి ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను. బీసీలకు ఉన్నతమైన రాజకీయ పదవులు దక్కాలంటే అందరూ ఏకాభిప్రాయానికి రావడం ఎంతో ముఖ్యం. బీసీల్లో ఏ కులానికి అన్యాయం జరిగినా అన్ని కులాలు ఒక్కటై గొంతు ఎత్తాలి. వృత్తి ఆధారిత కులాల పట్ల నాకు అపరిమితమైన గౌరవం ఉంది. ఆయా వర్గాల ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడతాను. ప్రతి ఒక్క బీసీ కులంలోనూ ఒక అద్భుతమైన నిద్రాణమైన కళ దాగి ఉంది. దానిని గుర్తించి సరిగ్గా ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుల కార్పొరేషన్లు కేవలం నామమాత్రంగా కాకుండా, ఆయా కులాల్లో దాగి ఉన్న అసలైన స్కిల్స్ ఏమిటో గుర్తించే వేదికలుగా మారాలి.

**మీ ఐక్యతే ... మీ విజయం**

దేశ జనాభాలో అత్యంత పటిష్టమైన 'ఓట్ బ్యాంక్' కలిగిన బీసీలు.. సంఘాలుగా కలిసి వస్తున్నప్పటికీ, ఎన్నికల సమయానికి ఓట్లుగా విడిపోవడం వల్లే రాజ్యాధికారానికి దూరమవుతున్నారు. బీసీ నాయకులు అధికారంలోకి వస్తే ఎంతో ఆనందిస్తాను. రామ్ మనోహర్ లోహియా తన 'క్యాస్ట్ ఆఫ్ ఇండియా' పుస్తకంలో రాసినట్లు.. అన్ని బీసీ కులాలు ఏకమై ఏకతాటిపైకి రాగలిగితే బీసీల విజయానికి ఎదురుండదు. ఇందుకోసం కేవలం నినాదాలు కాకుండా, అత్యంత క్రమశిక్షణతో కూడిన ఒక వ్యూహాత్మక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాల"ని చెప్పారు.

# ఈగల బెడద నివారణే ధ్యేయం సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రశాంత్ నగర్‌లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 27,నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి జిల్లా,రామగిరి మండలం,కల్వచర్ల గ్రామంలోని ప్రశాంత్ నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా తీవ్రంగా ఉన్న ఈగల బెడదకు అడ్డుకట్ట వేసేందుకు గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,వారికి ఈ సమస్య నుండి శాశ్వత ఉపశమనం కలిగించేందుకు గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ప్రశాంత్ నగర్‌లోని ప్రతి వీధిని,ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా శుభ్రం చేయించారు. నిల్వ ఉన్న నీటి గుంతలను పూడ్చివేసి,ఈగలు,దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు కాలనీ అంతటా బ్లీచింగ్ పౌడర్‌ను భారీగా చల్లించారు.

**ఆరోగ్య పరిరక్షణే మా ప్రథమ ప్రాధాన్యత**

ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఈగలు,దోమల బెడద వల్ల వైరల్ జ్వరాలు,డెంగ్యూ,మలేరియా వంటి బ్యాక్టీరియా సంబంధిత ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. కేవలం అధికారుల చర్యల వల్లే కాకుండా,ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ ఆరోగ్య గ్రామం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

**ప్రజలు సహకరించాలి**

గ్రామస్తులు ఎవరి ఇంటి పరిసరాలను వారే స్వచ్ఛంగా ఉంచుకోవాలని,ఇళ్ల ముందు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులు ఈ సందర్భంగా సూచించారు. చెత్తాచెదారాన్ని వీధుల్లో వేయకుండా,పంచాయతీ ట్రాక్టర్‌కే అందించాలని కోరారు. గ్రామస్తులంతా సమన్వయంతో సహకరిస్తేనే అంటువ్యాధుల రహిత కల్వచర్లను నిర్మించుకోగలమని పిలుపునిచ్చారు. ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ దేవేందర్,ఆశా వర్కర్ స్వప్న, గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు పంచాయతీ సిబ్బంది, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పారిశుధ్య పనులపై కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





# బాలసదనం ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి





**తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తులకు చోటు లేదు**

**పెండింగ్ భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి**

**సుల్తానాబాద్ మండలంలోని బాలసదనం,వృద్ధాశ్రమం,తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 27,నేషనలిస్ట్ వాయిస్**

మే 29న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా బాల సదనం ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్‌లోని బాలసదనం,వృద్ధాశ్రమం,తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ**

మే 29న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా బాలసదనం ప్రారంభోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాలసదనం నిర్వహణ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,చిన్నారులకు సౌకర్యవంతమైన మరియు భద్రమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడి వసతులు,ఆహారం, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. తదుపరి సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవా ద్వారా వివిధ ధృవపత్రాల కోసం వచ్చే దరఖాస్తులను సకాలంలో స్క్రూటినీ పూర్తి చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తులకు ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేసిన కలెక్టర్,ప్రజలు తమ సమస్యలను నేరుగా తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత,జవాబుదారీతనం,ప్రజలకు సత్వర సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పర్యటనలో బి.డబ్ల్యూ.ఓ.వేణుగోపాల్,సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరొద్దీన్,తదితర అధికారులు పాల్గొన్నారు.

# సదాశివపేట లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి నేషనలిస్ట్ వాయిస్ పత్రిక మే 27**

రూ.93 లక్షల తో సదాశివపేట పట్టణం లో నూతనంగా ఏర్పాటు చేయబోయే విద్యుద్దీపాలకు శంకుస్థాపన మాలపాడు గ్రామం లో మహిళా శక్తి భవన పనుల ప్రారంభం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి బుధవారం సదాశివపేట లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సదాశివపేట పట్టణం లోని గాంధీ చౌక్ వద్ద ౧ఖఖీ×ణజ నిధుల తో " కోహీర్ బేస్ నుండి దుర్గమ్మ దేవాలయం మరియు ఆత్మకూర్ గౌని నుండి సిద్దాపూర్ గౌని వరకు రూ.93.00 లక్షల తో ఏర్పాటు చేయనున్న ఆధునిక విద్యుద్దీపాలకు ౧+××జ చైర్ పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం సిద్దాపూర్ ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ పనులు మరియు బక్రీద్ పండుగకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ ,వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి, కౌన్సిల్ సభ్యులు, పట్టణ ముఖ్య నాయకులు, మున్సిపల్ కమిషనర్ మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు. మాల పాడు గ్రామం లో సమైక్య భవనానికి శంకుస్థాన సదాశివపేట మండలంలోని మాలపాడు గ్రామంలో ఇందిరా మహిళాశక్తి భవనం నిర్మాణ పనులను నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల ఆర్థికాభివృద్ధి మరియు స్వయం ఉపాధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం డ్వాక్రా రుణ పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పెంచినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సంతోష్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు యశ్వంతరావు,



రవికుమార్, కాంగ్రెస్ నాయకులు మధు, చారి, గోపాల్ నర్సింలు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, గ్రామ సెక్రటరీ, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. మండల సమాఖ్య సమావేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి సదాశివపేట మండల సమైక్య కార్యాలయం నందు ప్రజా పాలనలో భాగంగా మండల సమైక్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో గత సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు చేపట్టిన కార్యక్రమాల పైన చర్చించారు. అలాగే మహిళా శక్తి క్రింద అమలవుతున్న కార్యక్రమాలు తీషి బస్సు మరియు జీవనోపాదులు ప్రణాళికలు పెట్రోల్ బంక్ జెండర్ కార్యక్రమాలు మొదలైన అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి జణజ చైర్మన్ గసిద్దన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు , శ్రీనివాస్ మండల అధ్యక్షులు వివిధ వివిధ గ్రామాల సర్పంచులు హాజరయ్యారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో మసీదులు,స్లాటర్ హౌస్‌ల పరిశీలన

## నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

**గోదావరిఖని మే 27 నేషనలిస్ట్ వాయిస్**

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మసీదులు, స్లాటర్ హౌస్‌లను గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సంబంధిత వెటర్నరీ వైద్యుడు డాక్టర్ ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన జాగ్రత్తలు,ప్రభుత్వ నిబంధనలను నిర్వాహకులకు వివరించారు.వెటర్నరీ డాక్టర్ ధృవీకరణ పత్రం లేకుండా పశువులను వధించరాదని స్పష్టం చేశారు.వధ ప్రక్రియ సమయంలో పరిశుభ్రత, ప్రజారోగ్యం, చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.పండుగను సామరస్య వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కోరారు.





# ఉద్యోగాల పేరుతో రూ.17.50 లక్షలు రసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు.కోర్టులో ఉద్యోగాల ఇప్పిస్తానంటూ మాయమాటలు.

## బాధితుల ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభం.

## ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ కె. నరేష్ కుమార్

**ఆదిలాబాద్ నేషనలిస్ట్ వాయిస్ మే 27**



ఇచ్చోడ మండలంలోని కామగిరి గ్రామానికి చెందిన నక్కల రమణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ ఎస్సై కె. నరేష్ కుమార్ తెలిపారు.ఫిర్యాదు ప్రకారం, నిందితుడు జీడిమెట్లకు చెందిన ఉప్పడి శంకర్ అనే వ్యక్తి కోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి ఫిర్యాదుదారు కుటుంబ సభ్యుల నుంచి దశల వారీగా రూ. 18,50,000/- తీసుకున్నాడు. అనంతరం ఉద్యోగాలు ఇప్పించలేనని చెబుతూ డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి కేవలం రూ. 1 లక్ష మాత్రమే తిరిగి ఇచ్చి మిగతా రూ. 17.50 లక్షలు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు పేర్కొన్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి మోసాలకు గురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.నిందితునిచే బాధింపబడిన ఇతర బాధితులు ఎవరైనా ఉన్నట్లయితే నిర్భయంగా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలిస్తాం

## వీరోజీపల్లి, జూకల్, బూరుగుపల్లి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో క్రాంతి కుమార్

## రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం

**పెద్ద శంకరంపేట:మే 27 ,నేషనలిస్ట్ వాయిస్:**

నిన్న కురిసిన వర్షాల నేపథ్యంలో వీరోజీపల్లి, జూకల్, బూరుగుపల్లి గ్రామాలలోని ధాన్య కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో క్రాంతి కుమార్ సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వర్షాలకు తడిసిన ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, రవాణా ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేదా నష్టం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో క్రాంతి కుమార్ తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఎక్కువగా ఉండకుండా రవాణా వేగవంతం చేయాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ జాకీర్ హుస్సేన్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





# గ్రామ పంచాయతీ సిబ్బందికి గుడ్‌న్యూస్..1వ తేదీనే జీతాలు

**నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక మే 27**

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న దాదాపు 50 వేల మంది సిబ్బందికి ప్రతి నెలా ఒకటో తేదీనే ఖచ్చితంగా జీతాలు చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు.ప్రభుత్వంలో అత్యున్నత హోదాలో ఉండే ఐఏఎస్ (×ూా) అధికారులకు ప్రతి నెల సమయానికి ఏ విధంగానైతే జీతాలు అందుతాయో, అదే రీతిలో గ్రామీణ స్థాయిలో కష్టపడే పంచాయతీ సిబ్బందికి కూడా ఒకటో తేదీనే వేతనాలు అందాలని ఆయన స్పష్టం చేశారు. ఇందులో రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న వారనే తేడాలు చూపించవద్దని, అన్ని విభాగాల ఉద్యోగులకు ఒకేలా న్యాయం జరగాలని సీఎం గట్టిగా పిలుపునిచ్చారు.ఈ ప్రక్రియలో ఒక్క రోజు ఆలస్యమైనా ప్రభుత్వం ఎంతమాత్రం సహించబోదని, అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అత్యవసర సేవల్లో నిరంతరం శ్రమిస్తూ, గ్రామీణ స్వరాజ్యానికి వెన్నుముకగా నిలుస్తున్న ఈ సిబ్బంది ఆర్థిక భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. ఈ వేతనాల చెల్లింపులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగడం కోసం ప్రతి నెల బడ్జెట్ నుండి రూ. 50 కోట్ల నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గతంలో పంచాయతీ సిబ్బందికి నెలల తరబడి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడిన





నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం అటు కాంట్రాక్ట్, ఇటు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాల్లో పెద్ద ఊరటను నింపింది. గ్రామీణ పాలనను మరింత బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయి కార్మికుల సంక్షేమానికి ఈ ముందడుగు ఎంతగానో తోడ్పడనుంది.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి సింగరేణి యాజమాన్యం 53 లక్షల నిధులు కేటాయింపు..

## సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవానికి నిధులు లేవని వేడుకలు జరుపని యాజమాన్యం

ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మై సంస్థను నష్టాల పాలు చేస్తున్న యాజమాన్యం

ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి క్రికెట్ ఆడితే 10 కోట్ల రూపాయల మంజూరు

కాటారం బహిరంగ సభ ఏర్పాట్లకు డోజర్ల లక్షల రూపాయల ఖర్చు

తాజాగా సింగరేణి వ్యాప్తంగా ఉండే 15 ఏరియాలలో తెలంగాణ అవతరణ దినోత్సవాలకు భారీగా నిధులు మంజూరు

కార్మికులకు కార్మికుల కుటుంబాలకు సంక్షేమ పథకాలుసున్నా.

సంస్కరణలు జీరో

ఇలాంటి నికృష్టపు పనులు చేస్తుంటే గుర్తింపు సంఘాలకు కళ్ళు లేని కబోధులైనారు

ఇంటి పండుగను విడిచిపెట్టి బయటి పండుకు సంకలు కొట్టుకుంటున్న సింగరేణి సంస్థ తీరు సిగ్గుచేటు

హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ

గోశిక అశోక్

**గోదావరిఖని మే 27 నేషనలిస్ట్ వాయిస్**

వందేళ్లకు పైబడి సుదీర్ఘ చరిత్ర కలిగి ఉన్న సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవాలకు నిధులు లేవని ఉత్సవాలను జరపకుండా కార్మికుల సంతోషాలను మట్టిలో కలిపి మాయ చేసి చడి చప్పుడు లేకుండా ఉన్న సింగరేణి యాజమాన్యం ప్రస్తుతం జూన్లో జరగబోయే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలకు 53 లక్షల రూపాయలను కేటాయించడం ఎంతవరకు సమంజసం అని హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోశిక అశోక్ యాజమాన్యాన్ని నిలదీస్తున్నారు సింగరేణి బొగ్గ గనుల్లో నిత్యం పుట్టి పెరిగినట్టుగా ప్రమాదాలు అంచున గని కార్మికులు పనిచేసి బొగ్గును వెలికితీస్తే వచ్చి లాభాలతో సింగరేణి యాజమాన్యం డైరెక్టర్లు అధికార యంత్రాంగం తెల్ల బట్టలు వేసుకొని కాలర్లు ఎగురవేసుకుంటూ ప్రభుత్వానికి తొత్తులుగా మారుతున్నారు. సింగరేణి డబ్బును ప్రభుత్వం పథకాలకు ముఖ్య మంత్రి మంత్రుల బహిరంగ సభలకు ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యేల మంత్రుల పర్యటనలో అయ్యే ఖర్చులకు కేటాయిస్తూ సింగరేణి గర్భంలో పనులు చేసుకుంటూ ఆవిర్భావ దినోత్సవాల్లో కార్మికులను సన్మానించుకుంటూ వారి సేవలకు గుర్తింపు ఇస్తూ వారి కుటుంబాల్లో ఆనంద ఉత్సవాలను వెల్లి విరబూసేలా చేయాల్సిన యాజమాన్యం నిర్దాక్షిణ్యంగా నిధులు లేవని గత డిసెంబర్లో జరిగే వేడుకలను నిలిపివేశారు ఆ తరువాత నిధులు లేవని ఒక్కొక్క సంస్కరణలను కార్మిక హక్కులను కాలరాస్తూ ఆనాటి నిజాం వైఖరిని నిరంకుషత్వ వైఖరిని ఈనాడు రుద్దుతున్నారు. నిధులు లేవని అలకపాను వేసిన యాజమాన్యం కు ఇప్పుడు ఆ ముఖ్యమంత్రి క్రికెట్ ఆడితే వస్తే కోట్లు ఈ ముఖ్యమంత్రి మంత్రులు బహిరంగ సభకు వస్తే కోట్ల రూపాయలు ఖర్చు పెడతారు ఇప్పుడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలకు 53 లక్షలు ఖర్చుపెడతారు ఇదెక్కడి న్యాయం అండి అని గోశిక అశోక్ ప్రశ్నిస్తున్నారు ప్రతి డివిజన్ కు రెండు నుండి మూడు లక్షల రూపాయలతో ఆయా ఏరియాలలో జెండాలు ఎగురవేసి జెండాలు రంగురంగుల జెండాలను కార్మిక వాడల్లో చౌరస్తాలో అలంకరింపజేసి డబ్బు చప్పులతో వాయిద్యాలతో ఊరేగింపులు ప్రదర్శన నిర్వహిస్తూ ఘనంగా వేడుకలను జరపాలని ఖర్చు చేస్తున్న తీరు ఒక్కసారి కార్మిక లోకం తెలుసుకోవాలి ఇలాంటి అనవసరపు ఖర్చులను యాజమాన్యం చేయడంలో ముందుకు వస్తుంటే కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల క్షేమం కోసం కార్మికుల అభివృద్ధి కోసం అలాగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవాల కోసం కార్మికులను సన్మానం చేయడం కోసం ఖర్చు పెట్టడంలో ఎందుకు నిధులు లేవని నిలిపివేశారు ఒక్కసారి కార్మికుల్లోకం ఘాటుగా విమర్శించాలని ఆయన హితం పలుకుతున్నారు సింగరేణి సంస్థలు ఎప్పుడైతే కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వానికి ప్రవేశం ఏర్పడిందో అప్పటినుండే సింగరేణి సంస్థ చైర్మన్ డైరెక్టర్లు జనరల్ మేనేజర్లు అంతా కూడా ప్రభుత్వానికి తొత్తులై వారు చెప్పిందే వినుకుంటూ వారు చెప్పిందే చేసుకుంటూ కార్మికులను నిండా ఉంచుతున్నారని అని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు జరపాలి కానీ ప్రభుత్వం నిర్వహించాలి ప్రభుత్వమే కార్యక్రమం నిర్వహించాలి అలాంటిది ఒక సంస్థకు నష్టాల్లో ఉన్నప్పటికీ అనుకున్న ఉత్పత్తి లక్ష్యం రానప్పటికీ పక్కకు పెట్టి ఈ వేడుకలను అత్యంత వైభవంగా జరపాలని ఆదేశాలు జారీ చేయడం ప్రభుత్వం ఆదేశించడం యాజమాన్యం అందుకు నిధులు మంజూరు చేయడం దీని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో ఒకసారి కార్మిక వర్గం అంతా కనువిప్పు చేసుకుని తగిన గుణపాఠం చెప్పాలని రాబోయే ఎన్నికల్లో గుర్తింపు సంఘం యొక్క నాయకుల యొక్క మెడలు వంచేలా సరైన తీర్పుని ఇవ్వాలని గోశిక అశోక్ కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నారు



# కొనుగోళ్ళు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి





## : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల, నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మే 27**

తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బుధవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఈ కేంద్రంలో ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారు అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ ఆరా తీయగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, తూకం వేసిన బస్తాలను మిల్లుకు వాహనాల ద్వారా తరలిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. తూకం వేసిన బస్తాలను జాప్యం చేయకుండా కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని కలెక్టర్ సూచించారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముందుగానే టార్పాలిన్లు సరిపడా అందుబాటులో పెట్టుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు తరలించిన అనంతరం మిల్లులో అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని రైతులను కోరారు. తనిఖీలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, తదితరులు ఉన్నారు.

# పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించడమే 'పోష్' చట్టం 2013 ముఖ్య ఉద్దేశ్యం

## పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీలకు అవగాహన సదస్సు

## జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మే 27,నేషనలిస్ట్ వాయిస్**

పని ప్రదేశాలలో మహిళలపై జరిగే లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013 పై ప్రతి ఒక్క మహిళా ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలని అధికారులు పిలుపునిచ్చారు.పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ రిసోర్స్ పర్సన్స్ (ఆర్.పి) లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధికారులు మహిళా చట్టాలు,వారి హక్కుల గురించి సుదీర్ఘంగా వివరించారు.

**కమిటీల ఏర్పాటు-బాధితులకు అండ**

జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ,పని ప్రదేశాలలో మహిళలు ఎలాంటి భయం లేకుండా,ఆత్మవిశ్వాసంతో పని చేసే వాతావరణాన్ని కల్పించడమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.సంస్థలలో ఏర్పాటు చేసే 'ఇంటర్నల్ కమిటీ'మరియు జిల్లా స్థాయిలో ఉండే 'లోకల్ కమిటీ' ల ప్రాముఖ్యతను ఆర్పీలకు కూలంకషంగా వివరించారు.మహిళలు వేధింపులకు గురైతే ఈ కమిటీలను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని తెలిపారు.జీసీడీఓ జి.కవిత రెడ్డి మాట్లాడుతూ,సమాజంలో మహిళా చట్టాల పట్ల అవగాహన ఎంత ముఖ్యమో,మహిళల ఆరోగ్యం మరియు విద్య కూడా అంతకంటే ముఖ్యమని నొక్కి చెప్పారు.విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యమవుతుందని,ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య విషయాలలో శ్రద్ధ వహించాలని కోరారు.









**అంగన్‌వాడీ సేవలు-భరోసా కేంద్రాలు**


మంథని సీడీపీఓయూ.పుష్పలత మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ సేవలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో, పిల్లల సరైన ఎదుగుదలకు మరియు పౌష్టికాహార పంపిణీకి సంబంధించిన కీలక అంశాలను వివరించారు. అనంతరం భరోసా కేంద్రం కోఆర్డినేటర్ ఆశ్రిత మాట్లాడుతూ,వివిధ సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్న మరియు బాధితులైన మహిళలకు భరోసా కేంద్రం ద్వారా ఎలాంటి ఉచిత న్యాయ,వైద్య, కౌన్సిలింగ్ సేవలు అందుతాయో వివరించి,వారికి ధైర్యాన్ని నింపారు.ఈ అవగాహన సదస్సు మహిళా ఉద్యోగుల్లో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపింది.కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,టీఎంసీ కందుల స్వప్న,సాధికారత కేంద్రం అకౌంటెంట్ సమత,స్వర్ణలత లతో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,రిసోర్స్ పర్సన్స్, ఓబీలు మరియు సానిటేషన్ వర్కర్స్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ట్రోలర్స్‌ను పెద్దగా పట్టించుకోను

## పెద్ది మూవీపై జగపతిబాబు

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్ర బృందం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రమోషన్స్‌తో బిజీగా ఉండగా, ఇటీవల జరిగిన కొన్ని ఈవెంట్లలో రామ్ చరణ్ మాట్లాడిన తీరు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. కొన్ని సందర్భాల్లో పేర్లు మర్చిపోవడం, బెంగళూరు ఈవెంట్‌లో కొద్దిగా కన్నడలో మాట్లాడటం వంటి అంశాలపై కొందరు సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. ఈ నేపథ్యంలో 'పెద్ది' చిత్రంలో అప్పలసూరి అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్న జగపతి బాబు తాజాగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్ చరణ్‌పై జరుగుతున్న ట్రోలింగ్‌తో పాటు తనపై గతంలో వచ్చిన విమర్శలపైనా స్పందించారు. ట్రోలింగ్ చేసే వాళ్ల గురించి నేను పెద్దగా పట్టించుకోను. పనిలేని వాళ్లు ఎవ్వరినైనా కిందకి లాగాలనే ఉద్దేశంతో ఇలాంటి పనులు చేస్తుంటారు. చరణ్ ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డాడు, ఎన్ని గాయాలు అయ్యాయి, ఎంత శ్రమించాడు అనే విషయాలను పక్కనపెట్టి చిన్న విషయాలను పట్టుకుని పెద్దదిగా చేస్తున్నారని అన్నారు. అలాగే ఒక పెద్ద సినిమా ప్రమోషన్స్ సమయంలో హీరోలపై ఎంత ఒత్తిడి ఉంటుందో కూడా ఆయన వివరించారు. ఒకవైపు డబ్బింగ్ పనులు, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్, సెన్సార్, థియేటర్ల వ్యవహారాలు.. ఇలా ఎన్నో బాధ్యతలు ఒకేసారి ఉంటాయి. ఆ ఒత్తిడిలో చిన్న చిన్న విషయాలు మర్చిపోవడం సహజం. నేను కూడా చాలా సందర్భాల్లో మర్చిపోతాను. అలాంటివాటిని పట్టుకుని ట్రోల్ చేయడం సరికాదు అని వ్యాఖ్యానించారు. ఇక తనపై గతంలో వచ్చిన ట్రోలింగ్‌పై కూడా ఆయన స్పందించారు. ఒక సీన్ కోసం నేను 70 లేదా 80 టేక్స్ తీసుకున్నానని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. కానీ అందులో ఎలాంటి నిజం లేదు. ఎక్కువలో ఎక్కువ మూడు టేక్స్ తీసుకుని ఉంటాను. పూర్తిగా ఫేక్ సమాచారంతో ట్రోలింగ్ చేశారని స్పష్టం చేశారు.



## పెద్ది మూవీ జపాన్‌లో విడుదల లేనట్లే

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్న జపాన్ అభిమానులకు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. మొదట్లో చిత్రబృందం పెద్ది సినిమాను భారతదేశంతో పాటు జపాన్‌లో కూడా అదే రోజున విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా జపాన్‌లో భారీ విజయం సాధించడంతో అక్కడ రామ్‌చరణ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ సినిమా ద్వారా ఆయన నటనకు జపాన్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. దీంతో పెద్ది సినిమాను కూడా జపాన్‌లో ఒకేసారి విడుదల చేస్తే మంచి స్పందన వస్తుందని నిర్మాతలు భావించినట్లు తెలుస్తోంది. జపాన్ అభిమానులు కూడా ఈ వార్తతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అయితే విడుదలకు కొద్ది రోజుల ముందు చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొన్ని అనివార్య కారణాల వల్ల జపాన్‌లో పెద్ది సేమ్ డే రిలీజ్‌ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో జూన్ 4న సినిమా అక్కడ విడుదల కాన్లటైంది.ఈ వార్తతో జపాన్‌లోని రామ్‌చరణ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. అలాగే అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ అదే రోజు విడుదల జరిగి ఉంటే అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో కలెక్షన్లు నమోదు అయ్యే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక పెద్ది చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.

# కమల్‌హాసన్‌ను కలిసిన భాగ్యశ్రీ భోర్సే



కోలీవుడ్ నటుడు శివ కార్తికేయన్ 'సెయాన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కమల్ హాసన్ సొంత నిర్మాణసంస్థపై ఈ సినిమా రానుంది. ఇందులో హీరోయిన్‌గా నటిస్తోన్న భాగ్యశ్రీ బోర్సే తాజాగా కమల్‌ను కలిశారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.
డియర్ కమల్ హాసన్ సర్..
చిన్నప్పటినుంచి మిమ్మల్ని చూస్తూ పెరిగాను. ఇప్పుడు ఆ చిన్న అమ్మాయి మీ సినిమాలో నటిస్తోంది. మీరు నా తలపై చేయి వేసి ఆశీర్వదించిన క్షణాలను వర్ణించడానికి మాటలు సరిపోవు. మీరు గర్వపడేలా చేస్తానని ప్రామిస్ చేస్తున్నా అని భాగ్యశ్రీ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫోటో, ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'అమరన్' విజయం తర్వాత శివకార్తికేయన్.. కమల్‌హాసన్ సొంత నిర్మాణసంస్థలో చేస్తున్న రెండో చిత్రమిది. శివకుమార్ మురుగేశన్ తెరకెక్కిస్తున్నారు. 'ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా. కుటుంబ ప్రేక్షకుల్ని అలరించే భావోద్వేగాలు, మాస్ యాక్షన్, వినోదాన్ని మిళితం చేసుకుని ఉంటుందని టీమ్ తెలిపింది. ఈ సినిమా అక్టోబరులో థియేటర్లలోకి రానుంది.




# సమ్మర్ హాలిడేస్ టీజర్ విడుదల

ఏ మిడిల్ క్లాస్ బయోపిక్'తో అందరికీ చేరువయ్యాడు నటుడు రోహన్. ఈ సమ్మర్‌లో మరోసారి నవ్వులు పంచేందుకు వచ్చేశాడు. రోహన్, అరుణ్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సమ్మర్ హాలీడేస్'. శ్రీకర్ నాయన్ తెరకెక్కిస్తున్నారు. జయసుధ, వాసుకీ ఆనంద్, రాజీవ్ కనకాల కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్ర బృందం పంచుకుంది.

## మా ఊరి వాతావరణమే ఎల్లమ్మకు చేరువ చేసింది

బలగం వేణు దర్శకత్వం వహిస్తున్న ఎల్లమ్మలో హీరోగా దేవిశ్రీప్రసద్ నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పార్ట్ మొదలయ్యింది. తాను కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాని చేయడానికి స్ఫూర్తినిచ్చిన విషయాల్ని ఓ వీడియోతో పంచుకున్నారు దేవిశ్రీప్రసాద్. సంగీత దర్శకుడిగా సుపరిచితమైన ఆయన కథానాయకుడిగా 'ఎల్లమ్మ' సినిమాతో తెరకు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే. వేణు ఎల్దండి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మిస్తున్నారు. తెలుగుతోపాటు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల దేవిశ్రీ ప్రసాద్ తన స్వగ్రామమైన వెదురుపాకని సందర్శించి, ఆ ఊరి జాతర వేడుకల్లో భాగమయ్యారు. అందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ 'మా నాన్న జన్మించిన ఊరు వెదురుపాక. ప్రకృతి, గ్రామీణ జీవన సౌందర్యం గురించి తెలుసుకోవాలని మా నాన్న చిన్నప్పుడు మమ్మల్ని తరచూ చెన్నై నుంచి వెదురుపాక తీసుకొచ్చేవారు.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656